ప్రజాశక్తి

మంగళవారం 16 ఏప్రిల్ 2024 · 8 పేజీలు

ఎన్‌టిఆర్

కృష్ణా

కృష్ణాలో ముగిసిన బస్సు యాత్ర

కేసరపల్లిలో సిఎంకు పలువురు పరామర్శ

ఒక రోజు విశ్రాంతి అనంతరం ముందుకు సాగిన సిఎం జగన్

ప్రజాశక్తి - కృష్ణా ప్రతినిధి, గన్నవరం, ఉంగుటూరు, జంక్షన్, గుడివాడ, రూరల్

వైసిపి అధినేత, ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చేపట్టిన 'మేమంతా సిద్ధం' బస్సు యాత్ర మంగళవారం కృష్ణాజిల్లాలో ముగిసింది. రాయి దాడి తర్వాత సీఎం జగన్ మోహన్ రెడ్డి ఆదివాంరం ఒకరోజు విరామం తీసుకున్న అనంతరం సోమవారం కేసరపల్లి నుంచి చేపట్టిన బస్సు యాత్రకు పలుచోట్ల ఘన స్వాగతం లభించింది. గన్నవరంలో సిట్టింగ్ ఎమ్మెల్యే వల్లభనేని వంశీ ఆధ్వర్యంలో గన్నవరం, ఉంగుటూరు మండలాల నుంచి వాహనాల్లో వచ్చిన పార్టీ కార్యకర్తలు, నాయంకంలం, అభిమానులు పెద్ద ఎత్తున గన్నవరం గాంధీ బొమ్మ సెంటర్లో ఘన స్వాగతం పలికారు. ఉదయం 9.30 గంటలకు బస్సు యాత్ర ప్రారంభమవుతుందని ప్రకటించినా 11గంటలకు జగన్ బస్సు యాత్రను ప్రారంభించారు. దుర్గాపురం, కొత్తపేట సెంటర్లలో రోడ్డుకు ఇరువైపులా జనాలు భారీ సంఖ్యలో నిల్చొని స్వాగతం

గుడివాడలో జరిగిన సభకు, గన్నవరంలో జరిగిన యాత్రకు హాజరైన జనం

సిఎం కాన్వాయ్‌లో మహిళకు గాయాలు

తొక్కిసలాటలో మరొకరికి గాయం

గుడివాడలో సోమవారం జరిగిన ముఖ్యమంత్రి జగన్ పర్యటనలో అపశృతి చోటుచేసుకుంది. నియోజకవర్గ పరిధిలోని నందివాడ మండలం జనార్ధనపురం వద్ద సిఎం జగన్ పర్యటన కాన్వాయ్‌లోని ఓ వాహనం కూరాకుల లక్ష్మీనరసమ్మ అనే మహిళ కాలుపైకి ఎక్కింది. దీంతో ఆ మహిళ గాయపడింది. ఆమెను వెంటనే గుడివాడ ఏరియా హాస్పిటల్‌కు తరలించారు. సిఎంను చూసేందుకు వచ్చిన ఎన్‌టిఆర్ జిల్లా గంపలగూడెం మండలం నెమలి

గ్రామవాసిగా గుర్తించారు. అలాగే ముదినేపల్లికి చెందిన బండి విజయరాజు అనే వ్యక్తి... సిఎం సభ ముగిసిన అనంతరం సభా ప్రాంగణంలో జరిగిన తొక్కిసలాటలో గాయపడ్డాడు. బారికేడ్లు పడడంతో కాలు పాదం తెగిపోయింది. హుటాహుటిన ఆయనను అంబులెన్స్‌లో స్థానిక ఏరియా ఆస్పత్రికి తరలించారు.

కొడుకు చికిత్సకు ఆస్తులమ్మేశా

- జగన్ సభలో బాధితుడి కేకలు
- ఆరోగ్య శ్రీ రాలేదు
- ఈసెట్ లో 9 ర్యాంకు వచ్చినా స్తోమత లేక చదువు మాన్పించా

"ముఖ్యమంత్రి గారూ...ఓ ముఖ్యమంత్రి గారో...నాగోడు వినండి..' అంటూ "మేము సిద్ధం' సభలో గుడ్లవల్లేరు మండలం పేజేంద్ర గ్రామానికి చెందిన షేక్ హుస్సేన్ పెద్దపెట్టున వేసిన కేకలు సభలో కలకలం సష్టించాయి. సీఎం ఉపన్యాసం కొనసాగుతున్న సమయంలోనే వేదిక గ్యాలరీ బారికేడ్ల వద్ద ముందు వరుసలోని ఉన్న హుస్సేన్ పేపర్లు చూపుతూ కేకలు వేయడంతో పోలీసులు అప్రమత్తమయ్యారు. సీఎం రమ్మన్నారని పిలిచినా హుస్సేన్‌కు అవకాశం కల్పించలేదు. ఈ సందర్భంగా హుస్సేన్ మాట్లాడుతూ తన కుమారుడు అల్తా ఉల్లా చికిత్సకు ఇల్లు, ఆస్తులు అమ్మడంతోపాటు రూ.7 లక్షల వరకు అప్పులయ్యానని వాపోయాడు. తమకు ఆరోగ్య శ్రీ అందలేదని, డబ్బులు ఇప్పించాలని కోరుకోవడానికి వచ్చానని చెప్పాడు. అప్పుల కారణంగా ఈసెట్ లో రాష్ట్ర స్థాయిలో 9 వ ర్యాంకు వచ్చినా తన కొడుకుని చదువు మానిపించాల్సి వచ్చిందని ఆవేదన వ్యక్తం చేశాడు.

గృహ నిర్బంధంలో ఉన్న నేతలు ఆర్‌సిపి రెడ్డి, బి.వి.శ్రీనివాస్, అరుణ

సిపిఎం నేతల గృహ నిర్బంధం

ఎక్కడికి వెళ్లినా వెంబడించిన పోలీసులు

వార్త మెయిన్‌లో

సిఎం మాట నిలబెట్టుకోవాలి : సిపిఎం

ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి టిడ్కో లబ్ధిదారులకు ఇచ్చిన మాటను నిలబెట్టుకోవాలని సిపిఎం నాయకులు ఆర్‌సిపి రెడ్డి డిమాండ్ చేశారు. స్థానిక సుందరయ్య భవన్లో ఆయన మీడియాతో మాట్లాడుతూ ఐదేళ్ల క్రితం నెహ్రు చౌక్ వద్ద సిఎం జగన్ టిడ్కో గృహాల లబ్ధిదారుల రుణాలను పూర్తిగా రద్దు చేస్తానని హామీ ఇచ్చారని గుర్తుచేశారు. ఎలక్షన్ కోడ్ అమలులో ఉండగా హౌస్ అరెస్టులు చేయడాన్ని ఖండించారు. అరెస్టులతో ఉద్యమాలను ఆపలేరన్నారు. మీడియా సమావేశంలో బి.వి.శ్రీనివాసరావు, బి.అరుణతోపాటు టిడ్కో లబ్ధిదారుల అభివృద్ధి కమిటీ అధ్యక్షులు ఆర్.సంగమ్మ, ఉపాధ్యక్షులు ఎం.దుర్గ, నూరున్నీసా, శివరాం ప్రసాద్, సిపిఎం పట్టణ నాయకులు ఆర్.కొండ పాల్గొన్నారు. సిపిఎం నేతల గృహ నిర్బంధాన్ని పార్టీ కృష్ణాజిల్లా కార్యదర్శి వై.నరసింహారావు ఖండించారు. ఎన్నికల కోడ్‌కు భిన్నంగా వ్యవహరించిన పోలీసులపై చర్యలు తీసుకోవాలని కోరారు.

దాడి ఘటనపై సిట్ దర్యాప్తు

8 ప్రత్యేక బృందాలు, 40 మంది సిబ్బంది ఏర్పాటు : సిపి రాణా వెల్లడి

ప్రజాశక్తి - విజయవాడ

రాష్ట్ర ముఖ్యమంత్రి సిఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డిపై జరిగిన రాయి దాడి ఘటనపై సిట్ దర్యాప్తు జరుపుతోందని ఎన్‌టిఆర్ జిల్లా పోలీసు కమిషనర్ కాంతిరాణాటాటా తెలిపారు. తన చాంబర్‌లో సోమవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ అనుమానం ఉన్న కొంత మందిని అదుపులోకి తీసుకొని విచారిస్తున్నామని తెలిపారు. నిందితుడిని అతి త్వరలోనే పట్టుకుంటామన్నారు. ఈ కేసు దర్యాప్తుకు తన నేతృత్వంలో ఒక డిసిపి, ఇద్దరు ఎడిసిపిలు, పలువురు ఎసిపిలు, సిఐలు మొత్తం 40 మందితో సిట్ ఏర్పాటైందన్నారు. నిందితుడి ఆచూకీ తెలిపిన వారికి రూ.2 లక్షల నగదు బహుమతి ఇస్తామని ప్రకటించారు. నిందితులను పట్టుకునేందుకు దోహదపడే ఖచ్చితమైన సమాచారాన్ని, దృశ్యాలను (సెల్‌ఫోన్, వీడియో రికార్డింగ్స్) అందించవచ్చని పేర్కొన్నారు. ప్రత్యక్ష సాక్షులు ఎవరైనా నేరుగా వచ్చి సమాచారం ఇవ్వొచ్చన్నారు. ఆచూకీ తెలిపిన వారి సమాచారాన్ని అత్యంత గోప్యంగా ఉంచుతామని తెలిపారు. ఫోన్, వాట్సాప్ ద్వారా లేదా నేరుగా వచ్చి తెలియచేయవచ్చని పేర్కొన్నారు. ఎన్‌టిఆర్ పోలీసు కమిషనరేట్‌లోని రూరల్ డిసిపి కంచి శ్రీనివాసరావు సెల్ నెంబర్: 9490619342, ఎడిసిపి టాస్క్‌ఫోర్స్ ఆర్ శ్రీహరిబాబు- ఫోన్ నెంబర్: 9440627089, కమిషనర్స్ టాస్క్‌ఫోర్స్ కార్యాలయం, నేతాజి బ్రిడ్జీ రోడ్డు, పశువుల ఆస్పత్రి పక్కన, లబ్బీపేట, కృష్ణలంక చిరునామాలోనైనా తెలిపాలని కోరారు. సిఎం భద్రత కోసమే విద్యుత్‌శాఖ వారి ద్వారా సరఫరాను కట్ చేయించినట్లు తెలిపారు. కరెంట్ తీయడం సెక్యూరిటీ ప్రోటోకాల్‌లో భాగమేనన్నారు. ఈ కేసు విచారణకు ఎనిమిది బృందాలను ఏర్పాటు చేసి, విస్తృతంగా దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు. ఈ సమావేశంలో రూరల్ డిసిపి శ్రీనివాసరావు పాల్గొన్నారు.

బంగారు ఆభరణాల దుకాణంలో దోపిడీ

ప్రజాశక్తి - కంచికచర్ల : ఎన్టీఆర్ జిల్లా కంచికచర్ల పట్టణంలో ప్రధాన రహదారిపై పోలీస్ స్టేషన్ ఎదురుగా ఉన్న బంగారు దుకాణంలో చోరీ జరిగింది. ఆదివారం అర్ధరాత్రి ప్రాంతంలో తాళాలు వేసి ఉన్న షట్టర్ పగలగొట్టి, అడ్డుగా ఉన్న గ్లాస్ డోర్‌ను సైతం ధ్వంసం చేసిన దుండగులు షాపులోని ప్రవేశించి దోపిడీకి పాల్పడ్డారు. షాపులో ఉన్న బంగారు వెండి నగలు, నగదు మొత్తం ఊడ్చేశారు. అందిన కాడికి దోచుకొని నగదు, వెండి బంగారు ఆభరణాలతో సిఐ కార్యాలయం మీదుగా ప్రధాన రహదారి పైకి పరారయ్యారు. కంచికచర్ల పట్టణం ప్రధాన రహదారిపై నిత్యం రద్దీగా ఉన్న కూడలిలో, పోలీస్ స్టేషన్ ఎదురుగా, స్టేషన్ కు 50 అడుగుల దూరంలో, సీఐ ఆఫీసుకు 100 అడుగుల దూరంలో ఏకంగా బంగారపు షాపు షట్టర్ తాళాలు పగలగొట్టి దొంగలు దొంగతనానికి పాల్పడ్డారు అంటే దోపిడి దొంగలు ఎంత బరితెగించారో అర్థమవుతుంది. కంచికచర్ల శ్రీ వాసవి జ్యువెలర్స్ లో దోపిడీ జరగడంతో ఒక్కసారిగా కంచికచర్ల ప్రాంతం ఉలిక్కిపడింది.

కంచికచర్ల లో దోపిడీ జరిగిన షాపు ప్రదేశాన్ని పరిశీలిస్తున్న నందిగామ ఏసిపి

పెరుగుతున్న దొంగతనాలు

కంచికచర్ల ప్రాంతాల్లో సైతం ఈ మధ్య ప్రాంతంలో బంగారు దుకాణాలు ఎక్కువగా ఏర్పాటయ్యాయి. జోరుగా బంగారు వ్యాపారం కొనసాగుతోంది. దీంతో దోపిడీ దొంగలు ముందుగానే రెక్కీ నిర్వహించి దొంగతనానికి పాల్పడ్డట్టు భావిస్తున్నారు. మోటార్ సైకిల్ పై వచ్చిన దొంగలు అర్ధరాత్రి రెండు గంటల ప్రాంతంలో దొంగతనం పూర్తిచేసుకుని యదేచ్ఛగా సిఐ కార్యాలయం మీదుగా గాంధీ సెంటర్ మీదుగా చెరువు కట్ట వైపు రహదారిపై వెళ్లినట్లు తెలుస్తోంది. ఒక బంగారు బిస్కెట్ వివిధ ఆభరణాలతో పాటు మొత్తం 350 గ్రాముల బంగారం, 8 కిలోల వెండి, మూడు లక్షల నగదు దొంగతనానికి గురైనట్లు షాప్ యజమాని పోలీసులకు ఫిర్యాదు చేశారు. సుమారు ఇంకా మరొక 50 వేల నగదు షాపులోనే ఉంది. వెండి పట్టీలు కూడా ఇంకా భారీగానే షాపులో ఉన్నాయి. వీటిపై దొంగలు దష్టి సారించలేదు. ఇదే వీధిలో సుమారు పది షాపులకు పైగా ఆభరణాల దుకాణాలు ఉన్నాయి. సోమవారం ఉదయం నాలుగున్నర గంటల ప్రాంతంలో పక్కన టీ దుకాణాన్ని తెరిచేందుకు వచ్చిన వ్యక్తి, బంగారపు షాపు పగలగొట్టినట్లు గమనించి గోల్డ్ షాప్ యజమానికి ఫోన్ చేయడంతో దొంగతనం వెలుగు చూసింది.

526 సి విజిల్ ఫిర్యాదుల పరిష్కారం

జిల్లా కలెక్టర్ ఎస్.డిల్లీరావు

ప్రజాశక్తి-విజయవాడ : జిల్లాలో ఎన్నికల ప్రవర్తనా నియమావళి (ఎంసీసీ) అమల్లోకి వచ్చినప్పటి నుంచి ఇప్పటి వరకు సీ-విజిల్ ద్వారా 526 ఫిర్యాదులురాగా అన్నింటిని క్షుణ్ణంగా పరిశీలించి పరిష్కరించినట్లు జిల్లా కలెక్టర్ ఎస్.డిల్లీరావు సోమవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఓటర్ హెల్ప్‌లైన్, నేషనల్ గ్రీవెన్స్ సర్వీసెస్ పోర్టల్ (ఎన్‌జీఎస్‌పీ) తదితర మార్గాల ద్వారా మొత్తం 1,331 ఫిర్యాదులు రాగా 1,303 ఫిర్యాదుల పరిష్కార ప్రక్రియ పూర్తయిందని, మిగిలినవి పురోగతిలో ఉన్నాయని వివరించారు. ఓటరు హెల్ప్‌లైన్ (1950) ద్వారా 211 ఫిర్యాదులు రాగా 211 ఫిర్యాదుల పరిష్కారం పూర్తయిందన్నారు. ఎన్‌జీఎస్‌పీ ద్వారా 407 ఫిర్యాదులు రాగా 403 ఫిర్యాదులను పరిష్కరించినట్లు తెలిపారు. అదే విధంగా వాట్సాప్ నంబరు (9154970454) ద్వారా 31 ఫిర్యాదులు రాగా 27 ఫిర్యాదులు, కాల్ సెంటర్ (0866-2570051) ద్వారా 22 ఫిర్యాదులు రాగా 22 ఫిర్యాదులను పరిష్కరించినట్లు తెలిపారు. కంప్లయింట్ మేనేజ్‌మెంట్ సిస్టమ్ (సీఎంఎస్) ద్వారా 58 ఫిర్యాదులు రాగా 48 ఫిర్యాదులను, సీఈవో మెయిల్స్ ద్వారా 13 ఫిర్యాదులు రాగా 9 ఫిర్యాదులను పరిష్కరించినట్లు తెలిపారు. 63 ప్రతికూల వార్తలకు సంబంధించి 57 అంశాలను పరిష్కరించినట్లు తెలిపారు. ప్రతి ఫిర్యాదుపైనా ప్రత్యేకంగా దష్టిసారించి నాణ్యతతో పరిష్కరిస్తున్నట్లు కలెక్టర్ డిల్లీరావు తెలిపారు. అధికారులతో కలెక్టర్ సమీక్ష: ఈ నెల 18న నోటిఫికేషన్ విడుదల కానున్న నేపథ్యంలో కలెక్టర్ ఎస్.డిల్లీరావు ఎన్నికల నిర్వహణకు సంబంధించిన వివిధ అంశాలపై కలెక్టరేట్‌లోని తన ఛాంబర్‌లో సోమవారం సమీక్ష నిర్వహించారు. నామినేషన్ల ప్రక్రియ నిర్వహణకు చేయాల్సిన ఏర్పాట్లు, ఎన్నికల ప్రవర్తనా నియమావళి (ఎంసీసీ) అమలు సరళి, ఇంటెగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్ రూం కార్యకలాపాలు, వివిధ మార్గాల ద్వారా వస్తున్న ఫిర్యాదులు-వాటి పరిష్కారం, ఎన్నికల పరిశీలకులకు చేయాల్సిన ఏర్పాట్లు, ఎన్నికల సీజర్ మేనేజ్‌మెంట్ వ్యవస్థ అమలు, ఎన్నికల సిబ్బంది శిక్షణ కార్యక్రమాలు తదితరాలపై చర్చించి సూచనలు చేశారు. ఈ సమావేశంలో డీఆర్‌వో వి.శ్రీనివాసరావు, కలెక్టరేట్ ఏవో సీహెచ్ నాగలక్ష్మి, ఎన్నికల సెల్ సూపరింటెండెంట్ ఎం.దుర్గాప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

నామినేషన్‌కు హాజరుకావాల్సిందిగా కోరుతున్న సిహెచ్ బాబూరావు, చిత్రంలో కాశీనాథ్, సయ్యద్ జునైద్, బేగ్, రాజేశ్, పిళ్లా జయ

నామినేషన్ సందర్భంగా ఎఐసిసి సభ్యులకు ఆహ్వానం

విజయవాడ: ఇండియా వేదిక తరపున సిపిఎం సెంట్రల్ సిటీ అభ్యర్థిగా పోటీచేస్తున్న ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు సిహెచ్ బాబూరావు నామినేషన్ సందర్భంగా ఎఐసిసి సభ్యులను ఆహ్వానించినట్లు మాజీ సభ్యులు జునైద్ సోమవారం ఓ ప్రకటనలో తెలిపారు. నామినేషన్‌కు తనను ఆహ్వానించేందుకు సిపిఎం నేతలు వచ్చారని తెలిపారు. అభ్యర్థి సిహెచ్ బాబూరావు, పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు దోనేపూడి కాశీనాథ్‌తోపాటు బేగ్, రాజేశ్, పిళ్లా జయ తదితరులు వచ్చారని తెలిపారు.

రూ. 7.06 కోట్ల విలువైన వస్తువుల సీజ్ : కలెక్టర్

ప్రజాశక్తి-విజయవాడ : జిల్లాలో ఇప్పటి వరకు రూ. 7.06 కోట్ల విలువైన నగదు, మద్యం, మత్తు పదార్థాలు, విలువైన వస్తువులు, ఉచితాలు తదితరాలను సీజ్ చేసినట్లు కలెక్టర్ ఎస్.డిల్లీరావు ఓ ప్రకటనలో తెలిపారు. రూ. 3.16 కోట్ల నగదుతో పాటు రూ. 94.16 లక్షల విలువైన 19,583 లీటర్ల మద్యం, రూ. 12.20 లక్షల విలువైన 1,84,201 గ్రాముల మత్తు పదార్థాలు, రూ. 2.32 కోట్ల విలువైన 7,758 గ్రాముల విలువైన లోహాలు, రూ. 6.43 లక్షల విలువైన 132 ఉచితాలు తదితరాలను సీజ్ చేసినట్లు తెలిపారు. జగ్గయ్యపేట నియోజకవర్గానికి సంబంధించి రూ. 1.16 కోట్ల మేర సీజర్లు జరిగినట్లు వెల్లడించారు.

బాల్యవివాహాల నియంత్రణకు చర్యలు : జెసి

ప్రజాశక్తి-విజయవాడ : జిల్లాలో బాల్య వివాహాలు నియంత్రణకు పటిష్ట చర్యలు తీసుకోవడం జరిగిందని జిల్లా జాయింట్ కలెక్టర్ డా. పి. సంపత్ కుమార్ నేషనల్ కమిషన్ ఫర్ ప్రొటెక్షన్ ఆఫ్ చైల్డ్ రైట్స్ ఉన్నతాధికారులకు తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాల జాయింట్ కలెక్టర్లు, మహిళాభివృద్ధి స్త్రీ శిశు సంక్షేమ అధికారులతో సోమవారం నేషనల్ కమిషన్ ఫర్ ప్రొటెక్షన్ ఆఫ్ చైల్డ్ రైట్స్ సంస్థ వీడియోకాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. నగరంలోని జాయింట్ కలెక్టర్ క్యాంప్ కార్యాలయం నుండి జెసి డా. పి. సంపత్ కుమార్ వీడియోకాన్ఫరెన్స్ ద్వారా మాట్లాడుతూ జిల్లాలో బాల్యవివాహాలు నియంత్రణకు పటిష్ట చర్యలు తీసుకుంటున్నామన్నారు. గత మూడు నెలల్లో 25 బాల్య వివాహాలు (చైల్డ్ మ్యారేజ్) జరకుండా నియంత్రించడం జరిగిందని, వీటిలో రెండు బాల్యవివాహాలపై కేసులు నమోదు చేయడం జరిగిందన్నారు. బాల్య వివాహ నిషేధ చట్టముపై అన్ని శాఖల సమన్వయంతో జిల్లా వ్యాప్తంగా అవగాహన సదస్సులు నిర్వహించడం జరిగిందన్నారు. పాఠశాలలో చదువుకుంటున్న విద్యార్థులు డ్రాప్ అవుట్ కాకుండా అన్ని చర్యలు తీసుకుంటున్నామని, డ్రాప్ అవుట్ అయిన విద్యార్థులను గుర్తించి తిరిగి స్కూల్ నందు రీజాయిన్ చేయించడం జరిగిందని జాయింట్ కలెక్టర్ తెలిపారు.వీడియోకాన్ఫరెన్స్‌లో జిల్లా స్త్రీ శిశు సంక్షేమ శాఖ ప్రాజెక్ట్ డైరెక్టర్ జి. ఉమాదేవి, లైన్ డిపార్ట్మెంట్ జిల్లా అధికారులు, డిసిపిఓ రాజేశ్వరరావు, జాన్సన్ ఉన్నారు.

తాగునీటి సమస్యల పరిష్కారానికి కమాండ్ కంట్రోల్ రూమ్ ఏర్పాటు

ప్రజాశక్తి-విజయవాడ : జిల్లాలో వేసవి తాగునీటి సమస్యలు పరిష్కరించేందుకు ఆర్‌డబ్ల్యూఎస్ సర్కిల్ పరిధిలో డ్రాట్ సెల్ (కమాండ్ కంట్రోల్ రూమ్) ను ఏర్పాటు చేసినట్లు ఆర్‌డబ్ల్యూఎస్ ఎస్ఈ డి. వెంకటరమణ ఒక ప్రకటనలో తెలిపారు..జిల్లా పరిధిలో తాగు నీటి సమస్యలపై ప్రజలు ఈ కంట్రోల్ రూమ్‌నకు ఫిర్యాదు చేసిన వెంటనే తగు చర్యలు చేపట్టి సమస్యను పరిష్కరిస్తామన్నారు. ప్రతి రోజూ ఉదయం 8 నుండి రాత్రి 8 గంటల వరకూ ఈ కంట్రోల్ రూమ్ పనిచేస్తుందని, పర్యవేక్షక ఇంజినీర్, సిబ్బంది అందుబాటులో ఉంటారని తెలిపారు. తాగునీటి సమస్యలపై ప్రజలు ఉదయం 8 నుండి రాత్రి 8 గంటల వరకూ నేరుగానే టెలిఫోన్ ద్వారా తమ ఫిర్యాదులు చేయవచ్చని తెలిపారు. ఎటువంటి త్రాగునీటి సమస్యలు ఉన్నా ఆర్‌డబ్ల్యూఎస్ ఎస్ఇ డి. వెంకట రమణ - 9100121300, సిబ్బంది జి. పద్మజ - 9100121306, ఎల్‌పిఎస్ ఆర్. కష్ణ - 6304990363, ఎం. బాలచంద్ర - 9989206318 నెంబర్లకు తమ ఫిర్యాదు తెలియజేయవచ్చని పేర్కొన్నారు.

కృష్ణాలో ముగిసిన బస్సు యాత్ర

(మొదటి పేజీ తరువాయి)

పలికారు. ఎమ్మెల్యే వంశీ కార్యాలయం వద్ద వందలాదిమంది జెండాలు చేతబూని జై జగన్ అంటూ నినాదాలు చేశారు. అక్కడ నుంచి గాంధీ బొమ్మ సెంటర్ వరకు జన సందోహం కనిపించింది. రోడ్డుకి నాలుగు వైపులా ఉన్న జనాన్ని చూసి అభివాదం చేసేందుకు జగన్ బస్సు పైన చుట్టూ తిరిగారు. అనంతరం యాత్ర కొనసాగింది. అవుటపల్లి బస్సు యాత్ర చేరింది. అక్కడ జగన్ బస్సు దిగి ఓ వద్ధురాలిని ఆప్యాయంగా పలకరించారు. నిర్దేశించిన షెడ్యూల్ కంటే చాలా ఆలస్యంగా యాత్ర కొనసాగింది. పోలీసులు భారీ బందోబస్తు చేశారు. రోప్ పార్టీ జనాన్ని పక్కకు జరిపేందుకు నానా తండాలు పడ్డారు. కేసరపల్లి నుండి ప్రారంభమైన యాత్ర గన్నవరం, పెద అవుటపల్లి, ఆత్కూరు, పొట్టిపాడు, తేలప్రోలు, అంపాపురం, కోడూరుపాడు, వీరవల్లి, హనుమాన్ జంక్షన్ బైపాస్, పెరికీడు, కానుమోలు, ఆరుగొలను గ్రామాల మీదగా సాగింది. ప్రతి గ్రామంలోనూ ప్రధాన కూడళ్లలో వైసిపి నేతలు, కార్యకర్తలు స్వాగతం పలికేందుకు గుమిగూడంతో జగన్ బస్సు నుంచి బయటకు వచ్చి కరచాలనం చేశారు. అనంతరం గుడివాడ నియోజకవర్గంలో 'మేము సిద్ధం' బస్సు యాత్ర కొనసాగింది. ఎండను సైతం లెక్కచేయకుండా యాత్ర కోసం పడిగాపులు కాస్తూ సీఎం జగన్ అని కార్యకర్తలు నినాదాలు చేశారు. యాత్ర పుట్టగుంట మీదుగా జొన్నపాడు చేరుకుంది. అక్కడ సిఎం జగన్ భోజన విరామం తీసుకున్నారు. అనంతరం జొన్నపాడు, జనార్ధనపురం మీదుగా గుడివాడ చేరున్నారు. అక్కడ జరిగిన బహిరంగ సభలో పాల్గొని యాత్రను కొనసాగించారు. గుడివాడలో జరిగిన బహిరంగ సభకు వేలాది మంది హాజరయ్యారు. సిఎంపై దాడి నేపథ్యంలో సోమవారం బస్సు యాత్ర నిఘా నీడలో సాగింది. సీఎం జగన్ పర్యటించే ప్రాంతాలను పోలీసులు ముందుగానే నిశితంగా పరిశీలించారు. పూలు జల్లడం, క్రేన్‌లతో గజమాలలపై అధికారులు ఆంక్షలు విధించారు. గుడివాడ సభ అనంతరం హనుమాన్ జంక్షన్ జాతీయ రహదారి మీదుగా ఏలూరు జిల్లాలోకి యాత్ర ప్రవేశించింది. తనకు స్వాగతం పలికేందుకు వచ్చిన ప్రజలకు, నాయకులకు, కార్యకర్తలకు బస్సు పై నుంచి జగన్ అభివాదం చేస్తూ ముందుకు సాగారు. ముఖ్యమంత్రి జగన్ వెంట వైసిపి మచిలీపట్నం పార్లమెంట్ అభ్యర్థి డాక్టర్ సింహాద్రి చంద్రశేఖర్, గన్నవరం వైపిపి అభ్యర్థి వల్లభనేని వంశీ మోహన్, మాజీ మంత్రి పేర్ని నాని, వైసిపి రాష్ట్ర వైద్య విభాగం అధ్యక్షుడు గోసుల శివభరత్ రెడ్డి, కనుమూరి రాజబాబు తదితరులు ఉన్నారు.

సభకు వేలాది మంది హాజరు

గుడివాడ నాగవరప్పాడులో మేమంతా సిద్ధం బస్సు యాత్ర సాగింది. వేలాదిమంది ప్రజానీకంతో సభా ప్రాంగణంతోపాటు నాగవరప్పాడు రోడ్లన్నీ సభకు వచ్చిన జనంతో నిండిపోయాయి. తొలుత గన్నవరం నుండి గుడివాడ సరిహద్దు అరిపిరాల మీదుగా గుడివాడ నియోజకవర్గంలోకి సీఎం జగన్ బస్సు యాత్ర మధ్యాహ్నం మూడు గంటలకు ప్రవేశించింది. పుట్టగుంట మీదుగా సాగిన బస్సు యాత్ర 3:30 గంటలకు జొన్నపాడులో సీఎం జగన్ భోజన విరామం తీసుకున్నారు. అనంతరం సాయంత్రం ఐదు గంటలకు సభా వేదిక వద్దకు సీఎం జగన్ బస్సు యాత్ర చేరుకుంది. అరిపిరాల నుండి గుడివాడ సభా ప్రాంగణం వరకు దారి పొడవున వెల్లువలా వచ్చిన ప్రజానీకం సీఎం జగన్‌కు స్వాగతం పలికారు. సభా వేదిక వచ్చిన తర్వాత సీఎం జగన్ ప్రజలకు అభివాదం చేశారు. తొలుత ఎమ్మెల్యే కొడాలి నాని ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో మంత్రి జోగి రమేష్, మాజీ మంత్రి పేర్ని నాని, ఎంపీ అభ్యర్థి సింహాద్రి చంద్రశేఖర్, మచిలీపట్నం అభ్యర్థి పేర్ని కిట్టు, పెడన అభ్యర్థి ఉప్పాల రాంప్రసాద్, పామర్రు ఎమ్మెల్యే కైలే అనిల్ కుమార్, గన్నవరం ఎమ్మెల్యే వల్లభనేని వంశీ, అవనిగడ్డ ఎమ్మెల్యే సింహాద్రి రమేష్, జడ్పీ చైర్మన్ ఉప్పాల హారిక ,ఉమ్మడి కష్ణా జిల్లాలోని పలువురు ప్రజా ప్రతినిధులు, గుడివాడ నియోజకవర్గంలోని వైసిపి ప్రజాప్రతినిధులు, నేతలు పాల్గొన్నారు.వేదికపై కృష్ణాజిల్లాకు చెందిన ఎంపి, ఎంఎల్ఎ అభ్యర్థులను పేరుపేరున పరిచయం చేశారు.

సిఎం జగన్‌కు పలువురు పరామర్శ

అగంతుకుడి రాయి దాడిలో గాయపడి గన్నవరం మండలం కేసరపల్లిలో ఏర్పాటు చేసిన ప్రత్యేక శిబిరంలో విశ్రాంతి తీసుకున్న సీఎం జగన్మోహన్ రెడ్డిని సోమవారం పలువురు వైసిపి నేతలు, మంత్రులు, ప్రజాప్రతినిధులు పరామర్శించారు. చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి, బాలినేని శ్రీనివాస్, జోగి రమేష్, మొండితోక జగన్ మోహన్ రావు, వల్లభనేని వంశీ, దేవినేని అవినాష్, తిరుపతిరావు, ఉప్పాల రాము, ఉప్పాల హారిక, డాక్టర్ దుట్టా రామచంద్రరావు ఆయనను పరామర్శించారు. ముస్లిం మత పెద్దలు ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈ సందర్భంగా టిడిపికి చెందిన పలువురు నేతలు వైసిపిలో చేరారు.

వైసిపిలో చేరిన టిడిపి నేతలు

కేసరపల్లి క్యాంప్ వద్ద టిడిపి నేతలు దేవినేని గౌతమ్, దేవినేని స్మిత, కాంగ్రెస్ నేత.. ఉక్కు కాకాని రామ్మోహన్ రావు మనవడు కాకాని విజయ్ కుమార్ తదితరులు సీఎం జగన్ సమక్షంలో వైసిపిలో చేరారు. విజయవాడ వైసిపి అభ్యర్థి కేశినేని నాని ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

మహారాజశ్రీ కొవ్వూరు ప్రిన్సిపల్ సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) వారి కోర్టులో

E.P. 50/2023, O.S. 220/2021

Between:

DHr/ Plaintiff:

శ్రీ కనుమూరు మురళీ కృష్ణారెడ్డి

Vs

JDr/ Defendant: శ్రీమతి అడ్డాల అనిత

Respondent:

శ్రీమతి అడ్డాల అనిత, S/o. వీర వెంకట సత్యనారాయణమూర్తి, డో.నెం. 8-49, పోరంకి, పెనమలూరు మండలం, కృష్ణా జిల్లా, వుయ్యూరు JCJC Limits.

ఈ నెంబరు ఎగ్జిక్యూషన్ పిటీషనులో మీకు ఎన్ని పర్యాయములు నోటీసులు కోర్టు ద్వారాను, రిజిస్టరు పోస్టు ద్వారాను పంపినను మీరు తీసుకొనకపోవడం వలన అమలు జరగనందున శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారము ఈ ప్రకటన వేయడమయినది. యీ నెంబరులో మీరు **25-04-2024 తేదీన ఉదయం 10.30 ని॥లకు** శ్రీ కోర్టు వారి ముందు స్వయంగా గాని, ప్లీడరు గారి ద్వారా గాని హాజరయి ఆక్షేపణలు ఉన్న యెడల తెలియపరచుకొనవలెను. లేని యెడల మీ పరోక్షమున తీర్మానించడమగును అని మీకు ఈ పేపరు ప్రకటన ద్వారా తెలియచేయడమైనది.

వాయిదా: 25-04-2024

K.V.V.HARI MOHAN, Advocate

కొవ్వూరు Kovvur, E.G.Dist.

తేది.10-04-2024 Cell:9160061613

IN THE COURT OF THE PRL. SENIOR CIVIL JUDGE AT KOTHAGUDEM

I.P.No. 18 OF 2023

Between:

Siliveri Chandraiah...Insolvent petitioner

AND

Kancharla Rambabu & others .....Respondents

NOTICE

To

1) Kancharla Rambabu, S/o. Venkateswar Rao, R/o.H.No.24-1-130/A, Kallapalem Vijayawada.

2) Budireddy Appalaraju, S/o. Appalaraju, R/o.H.No.4-32, Balaji Towers, Vijaywada, Krishna District

That insolvent petitioner filed the above IP against both of you. Inspite of summons sent to both of you, both of you are evading to receive the summons on one or other pretext. Take note that the above case is posted on **04-06-2024.** If both of you fails to appear before this Hon'ble Court either person or through the counsel on **04-06-2024 at 10.30 AM** the matter will be determined exparte.

By order of the court.

A. RAM PRASADA RAO

Advocate for Insolvent petitioner

Kothagudem

Kothagudem

Date: 15-04-2024

మహారాజశ్రీ తిరువూరు అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

ఓ.యస్.నెం:02/2024

బిట్వీన్

కొమ్ము మాణిక్యం మరియు నలుగురు .....వాది

మరియు

కాటూరి ఏసురత్నం మరియు ఏడుగురు..ప్రతివాదులు

1. కొంగర శ్రీదేవి, భర్త: శ్రీనివాసరావు,
2. కాటూరి చిలకమ్మ, భర్త: లేటు వెంకటేశ్వరరావు
3. కాటూరి రఘు, S/o. లేటు వెంకటేశ్వరరావు
4. కాటూరి రజని, తండ్రి: లేటు వెంకటేశ్వరరావు,

మారేపల్లి గ్రామం, ఎ.కొండూరు మండలం, యన్.టి.ఆర్.జిల్లా (డి4, డి6, డి7, డి8)

పై నెంబరు దావా లో ఎన్ని పర్యాయాలు మీకు నోటీసులు పంపినా గాని మీరు తీసుకోకుండా కాలాహరణం చేయుచున్నారు. కావున పై నెంబరు దావా లో హాజరు నిమిత్తము ది.09-5-2024 వ తేదిన వాయిదా వేసియున్నారు. కాబట్టి మీరు వాయిదా రోజున ఉదయం 10.30 నిలకు స్వయంగా గాని, ప్లీడరు గారి ద్వారా గాని హాజరు అయ్యి ఆక్షేపణలు తెలియపరచగలరు. లేనియెడల పరోక్షముగా విచారణ జరిపి తీర్మానించబడునని ఇందుమూలముగా మీకు తెలియజేయడమైనది.

శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం

మేకల రవి, న్యాయవాది,

తిరువూరు. సెల్: 9491958845.

జనరల్ నోటీసు

నా క్లయింట్లు, కృషాజిల్లా, ఘంటశాల మండలం, కొడాలి గ్రామ వాసి బర,లపాటి శ్రీరామమూర్తి గారి కుమారుడు చక్రధర్ మరియు ప్రకాశంజిల్లా, గిద్దలూరు మండలం, ఉప్పలపాడు గ్రామ వాసి చీతిరాల సుబ్బారాయుడు గారి కుమారుడు సీతా రామాంజనేయులు నాకు ఇచిన సంజాయిషీ ప్రకారం యావన్మందికి తెలియజేయునది ఏమనగా...

నా క్లయింట్లుగానీ, వారి తరపువారు గానీ ఈ దిగువ షెడ్యూలు ఆస్తిని కృష్ణాజిల్లా, గుడివాడ రూరల్ మండలం, సైదేపూడి గ్రామ కాపురస్తురాలు వల్లభనేని రాజశేఖర్ గారి భార్య వల్లభనేని దుర్గ గారి వద్ద నుండి కొనుగోలు చేయుటకు నిశ్చయించుకొని వున్నారు. ఈ కొనుగోలుపై ఎవరికైనా ఎటువంటి అభ్యంతరాలు వున్న యెడల తమ ఆక్షేపణలను దిగువ అడ్రసుకు 7 రోజులలోపుగా తెలియజేయవలెను. లేనిచో ఈ దిగువ షెడ్యూలు ఆస్తి నిర్వివాద ఆస్థి అని తలచి, నా క్లయింట్స్ ఈ దిగువ షెడ్యూలు ఆస్థిని రిజిస్ట్రేషన్ చేయించుకొనెదరు. తర్వాత వచ్చే క్లయిమ్స్ నా క్లయింట్స్‌ను బైండ్ చేయజాలవు.

షెడ్యూలు ఆస్తి వివరం

కృష్ణాజిల్లా, గుడివాడ సబ్ రిజిస్ట్రారు వారి ఇలాకా గుడివాడ 16వ వార్డు ఏరియాలో చేరిన ఆర్.ఎస్.నెం. 197/1, 197/2లలో డి.నెం. 16/405-ఎ2నకు సమీపమున గల య. 0.05.75 సెంట్లు లేక 278.3 చ.గ. ఖాళీ నివేశన స్థలమునకు హద్దులు.

తూర్పు : యార్లగడ్డ సత్యంగారి ఇల్లు

దక్షిణం : మున్సిపల్ రోడ్డు

పడమర : సాదం భవనీశంకర్ నారాయణరాజు గారి స్థలం.

ఉత్తరం : సాదం నాగమల్లేశ్వరి

K.MURALI ADVOCATE,

GUDIVADA KRISHNA DISTRICT

PH.NO:9440117659, 8523850777

తాగునీటి చెరువులన్నీ నింపాలి : కలెక్టర్

మాట్లాడుతున్న కలెక్టర్ బాలాజీ

ప్రజాశక్తి-కలెక్టరేట్ (కృష్ణా)

జిల్లాలో వేసవిలో తాగునీటి సమస్య ఏర్పడకుండా తాగునీటి పథకాల చెరువులన్నీ నూరు శాతం నింపాలని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ అధికారులను ఆదేశించారు .ఇరిగేషన్, ఆర్డబ్ల్యూఎస్, పంచాయతీరాజ్ అధికారులతో సోమవారం కలెక్టరేట్లో కలెక్టర్ సమావేశం నిర్వహించి ప్రకాశం బ్యారేజీ నుండి కాలువల ద్వారా నీటిని వదులుతున్న నేపథ్యంలో ఇప్పటివరకు ఎన్ని చెరువులు నిండాయి, ఇంకా ఎన్ని నింపాలి వంటి అంశాలపై కలెక్టర్ సమీక్షించారు. ఈనెల 6వ తేదీ నుండి కాలువలకు నీటి విడుదల చేయడం ద్వారా జిల్లాలో ఇప్పటివరకు 150 చెరువుల వరకు 70 నుంచి 80 శాతం వరకు నింపినట్లు అధికారులు నివేదించారు. మరో నాలుగు రోజులు కాలువల ద్వారా నీటి సరఫరా ఉంటుందని ఇరిగేషన్ అధికారులు కలెక్టర్ నివేదించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో తాగునీటి పథకాల చెరువులు అన్ని పూర్తిస్థాయిలో నింపాలని అందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలన్నారు. ఇప్పుడు చెరువులన్నీ నింపడం ద్వారా రాబోయే రెండు మాసాల వరకు తాగునీటి సమస్య ఉండదని, అయితే జూన్ లో వర్షాలు కొంత ఆలస్యం అయినప్పటికీ సమస్య రాకుండ తాగునీటి చెరువులన్నీ కచ్చితంగా నూరు శాతం నింపాలని కలెక్టర్ ఆదేశించారు. ముఖ్యంగా తాగునీటి సమస్య ఎక్కువగా ఉన్న మండలాల్లో చెరువులన్నీ నూరు శాతం నింపుటకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలని కలెక్టర్ సూచించారు. ఈ సమావేశంలో ఇరిగేషన్ ఎస్ఇ ప్రసాద్‌బాబు, ఆర్‌డబ్ల్యూఎస్ ఈఈ శివప్రసాద్, డిపిఓ నాగేశ్వర నాయక్, ఇరిగేషన్ డిఇ మురళి పాల్గొన్నారు.

నేడు లెర్నింగ్ అచీవ్‌మెంట్ సర్వే

ప్రజాశక్తి-కలెక్టరేట్ (కృష్ణా): జిల్లా వ్యాప్తంగా మంగళవారం లెర్నింగ్ అచీవ్‌మెంట్ సర్వేను విజయవంతం చేయాలని జిల్లా విద్యాశాఖాధికారి తాహెరా సుల్తాన్ తెలిపారు. సర్వే నిర్వహణ పై సోమవారం స్థానిక కృష్ణవేణి ఐటిఐ కళాశాలలో రిసోర్స్ పర్సన్లకు శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎంపిక చేయబడిన పాఠశాలల్లోనే నాల్గో తరగతి విద్యార్థులకు ఈ సర్వే నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కృష్ణాజిల్లాకు సంబంధించి 142 పాఠశాలలను ఎంపిక చేయడం జరిగిందన్నారు. మొత్తం 3,229 మంది నాలుగో తరగతి విద్యార్థినులను గుర్తించడం జరిగిందని, వీరందరికీ మంగళవారం వారి పాఠశాలలోనే తెలుగు, ఆంగ్లము, గణితములలో ఏదైనా రెండు అంశాలలో ఒక్కొక్క సబ్జెక్టుకు సంబంధించి 90 నిమిషాల పాటు పరీక్ష నిర్వహించబడుతుందన్నారు. ఈ పరీక్ష ద్వారా విద్యార్థుల అభ్యసనా నైపుణ్యాలు, వెనుకబడిన అంశాలు, తద్వారా రాబోయే సంవత్సరములో అవలంభించాల్సిన విధానపరమైన మార్పులు, ఇదే కాకుండా లింగ ప్రాంత యాజమాన్య మాధ్యమ భేదాలను కూడా పరిగణలలోనికి తీసుకొని విశ్లేషించడానికి దోహదపడే ప్రక్రియ అన్నారు. ఇందుకు సంబంధించి 142 మంది ఫీల్డ్ ఇన్విజిలేటర్లకు, ఎంఈఓలకు శిక్షణ ఇవ్వడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో డిసీఈబీ సెక్రటరీ షేక్ జాన్ సాహెబ్ పాల్గొన్నారు.

'సిద్ధం'కు బస్సులు... ఇబ్బందుల్లో ప్రజలు

ప్రజాశక్తి-గన్నవరం: గుడివాడ సిద్ధం సభకు ఆర్టీసీ బస్సులను వెళ్లిపోవడంతో సోమవారం గన్నవరంలో ప్రయాణికులు బస్సులు లేక తీవ్ర ఇబ్బందులకు గురయ్యారు. విద్యార్థులు అగచాట్లు పడ్డారు. కళాశాలకు వెళ్లడానికి ఆటోలను ఆశ్రయించారు. చార్జీల మోత మోగింది. జేబులకు చిల్లులు పడింది. గన్నవరం మెయిన్ రోడ్డు పక్కనే ఉన్న బుద్ధవరం బస్టాప్ వద్ద ప్రయాణికులు బస్సుల కోసం నిలబడి మండుటెండలు ఇబ్బందులు పడ్డారు. గన్నవరం ఆర్టీసీ డిపోలో ఉన్న బస్సులన్నీ సిద్ధం సభకు వెళ్లిపోయాయి. ప్రత్యామ్నాయ మార్గాలు లేక, ఆటోలు ఎక్కడానికి అధికంగా ఛార్జీలు చెల్లించలేక వృద్ధులు, మహిళలు తలలు పట్టుకున్నారు.

హుండీల లెక్కింపు

ప్రజాశక్తి-అవనిగడ్డ: అవనిగడ్డలో వేంచేసి ఉన్న శ్రీ లంకమ్మ అమ్మవారి ఆలయం హుండీలను సోమవారం లెక్కించారు. మచిలీపట్నం దేవాలయాల తనిఖీ అధికారి శ్రీనివాస్ ఆధ్వర్యంలో లెక్కించగా 75 రోజులకు రూ.3,13,182 వచ్చినట్లు ఆలయ నిర్వహణ అధికారి యార్లగడ్డ శ్రీనివాస్ తెలిపారు.

కెయులో ప్రాంగణ ఎంపికలు

ప్రజాశక్తి-మచిలీపట్నంరూరల్

ప్రాంగణ ఎంపికల్లో కృష్ణా విశ్వవిద్యాలయం రికార్డు సృష్టిస్తుంది. గడిచిన రెండు వారాల్లో నాలుగు ప్రతిష్టాత్మక సంస్థలు విశ్వవిద్యాలయంలో ప్రాంగణ ఎంపికలు నిర్వహించి సుమారు రెండు వందల మందికి పైగా విద్యార్థులకు ఉద్యోగావకాశాలు కల్పించడం జరిగింది. ఉపకులపతి ఆచార్య జి జ్ఞానమణి ప్రత్యేక చొరవతో ప్రాంగణ ఎంపికల పరంపర కొనసాగుతోంది. సోమవారం ప్రతిష్మాత్మక సంస్థలు అశోక్ లేలాండ్, టాటా విస్ట్రన్ ప్రాంగణ ఎంపికలు నిర్వహించి సుమారు వంద మందిని ఎంపిక చేశాయి. అంజనాస్ ఫౌండేషన్ సహకారంతో ఈ ప్రాంగణ ఎంపికలు నిర్వహించడం జరిగింది. అశోక్ లేలాండ్ హెచ్ ఆర్ విభాగం డిప్యూటీ మేనేజర్ ఎస్ శంకర్, హెచ్ ఆర్ ట్రైనీ ఎస్ సుస్మిత, టాటా విస్ట్రన్ ప్రతినిధులు బి నవీన్, జి భవానీ ప్రాంగణ ఎంపికల ప్రక్రియ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆర్ట్స్

అండ్ సైన్స్ కాలేజీ ప్రధాన ఆచార్యులు ఆచార్య సుందర కృష్ణ, ఇంజినీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ విజయ కుమారి, ఫార్మసీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పి రాంబాబు, ట్రైనింగ్ అండ్ ప్లేస్మెంట్ విభాగం సమన్వయకర్త డా కిషోర్, ఇంజినీరింగ్ కళాశాల సహాయ ఆచార్యులు డా అలీ మీర్జా తదితరులు పాల్గొన్నారు.

అగ్నిప్రమాదాలపై అవగాహన

ప్రజాశక్తి-హనుమాన్ జంక్షన్: అగ్నిప్రమాదాల నివారణపై

ప్రజలకు అవగాహన కల్పిస్తూ చైతన్యం చేయడమే అగ్నిమాపక వారోత్సవాల ఉద్దేశమని ఫైర్ ఆఫీసర్ గరికపాటి రామ్మోహనరావు అన్నారు. మండల కేంద్రమైన బాపులపాడులోని ఆర్టీసీ బస్టాండ్, రైల్వే స్టేషన్, ఆరుగొలను గ్రామంలోప్రజలకు హనుమాన్జంక్షన్ అగ్నిమాపక కేంద్రం ఆధ్వర్యంలో సోమవారం అగ్నిప్రమాదాల నివారణపై అవగాహన కల్పిస్తూ కరపత్రాలను పంపిణీ చేశారు. ముందస్తు జాగ్రత్తలతోనే అగ్ని ప్రమాదాల నివారణ సాధ్యమని, అగ్ని ప్రమాదం జరిగితే వెంటనే 101కు గానీ, స్థానిక అగ్నిమాపక కార్యాలయానికి గానీ సమాచారమివ్వాలని సూచించారు. ఈ కార్యక్రమంలో లీడింగ్ ఫైర్మెన్ సం జీవ్ కుమార్, డీఓపీ సాంబశివరావు, ఫైర్మెన్ మురళి, శ్యాంబాబు, కృష్ణసాగర్, నాగార్జున, దుర్గాప్రసాద్, అబ్దులై తదితరులు పాల్గొన్నారు.

డ్రైయిన్‌లోకి దూసుకెళ్లిన ఎక్సైజ్ సిఐ వాహనం

ప్రజాశక్తి-కోడూరు: కోడూరు నుంచి అవనిగడ్డ వెళ్తున్న గ్యాస్ సిలిండర్ల వాహనం మాచవరం పెట్రోల్ బంక్ సమీపంలో అవనిగడ్డ ఎక్సైజ్ సిఐ వాహనాన్ని సోమవారం ఢీకొంది. దీంతో సిఐ వాహనం మెయిన్ రోడ్డు పక్కన ఉన్న డ్రెయిన్ కాలువలోకి దూసుకువెళ్లడంతో వాహనంలో ఉన్న సిఐ సత్యనారాయణకు, సిబ్బందికి, ఆటో డ్రైవర్‌కు గాయాలయ్యాయి. గ్యాస్ సిలిండర్లు చెల్లాచెదురుగా పడ్డాయి. ఈ ఘటనలో గ్యాస్ ప్రమాదం లేకపోవడంతో స్థానికులు ఊపిరి పీల్చుకున్నారు. ఘటనపై కోడూరు ఇంచార్జ్ ఎస్ఐ జి.రమేష్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

ఎన్నికల విధుల్లో అప్రమత్తంగా ఉండాలి

ప్రజాశక్తి-పెడన: వచ్చే నెలలో జరగనున్న సార్వత్రిక ఎన్నికల్లో సిబ్బంది విధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి పి వెంకటరమణ పేర్కొన్నారు. స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో నియోజకవర్గంలోని మున్సిపాలిటీతో పాటు గూడూరు, పెడన, బంటుమిల్లి, కత్తివెన్ను మండలాల పంచాయతీ కార్యదర్శిలకు ఆధార్ పోలింగ్ అధికారులతో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా వెంకటరమణ మాట్లాడుతూ ఎన్నికల వేళ పలు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఎన్నికల్లో ఎలాంటి అవకతవకలు జరక్కుండా, ప్రతిష్టంగా నిర్వహించాలని కోరారు. ఏమైనా సందేహాలు, సమస్యలు ఉంటే వెంటనే ఉన్నతాధికారులకు సమాచారం అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ కే రాంబాబు, ఎన్నికల సిబ్బంది పాల్గొన్నారు.

నేటి నుంచి సీతారాముల కల్యాణ వేడుకలు

ప్రజాశక్తి-గుడివాడ రూరల్: ఆంధ్రప్రదేశ్‌లో రెండో అపర భద్రాద్రిగా పేరుగాంచిన గుడివాడ మండలంలోని మోటూరులో శ్రీ సీతారామస్వామి కల్యాణ వేడుకలకు ఏర్పాట్లు పూర్తయ్యాయి. ఆలయాన్ని రంగులతో అందంగా ముస్తాబు చేసి విద్యుత్ దీపాలు ఏర్పాటు చేశారు. ఈ నెల 15 నుంచి 21 వరకు జరిగే కల్యాణ వేడుకలు తిలకించేందుకు సుదూర ప్రాంతాల నుంచి యాత్రికులు రానున్నారు. 15న ధ్వజారోహణతో ప్రారంభమైయ్యే కల్యాణ వేడుకలు 21న స్వామి వారి పవళింపు సేవతో ముగుస్తాయి. 17న శ్రీ సీతారామస్వామి వారి తిరుక్కల్యాణ మహోత్సవం జరగనుంది. గుడివాడ మార్కెట్ సెంటర్ నుంచి మోటూరు ఆలయం వరకు శ్రీ విద్య విద్యాసంస్థల ఆధ్వర్యంలో యాత్రికులకు ఉచిత బస్సు సర్వీసులు నడుపుతున్నారు. యాత్రికులకు ఎటువంటి ఆసౌకర్యమూ కలగకుండా ఏర్పాట్లు చేసినట్లు ఆలయ కార్యనిర్వహణాధికారిణి గొరిపర్తి నాగమౌనిక తెలిపారు. యాత్రికులు అన్నసమారాధనలో వేలాదిగా పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.

నాగమౌనిక

అప్పుల ఊబిలో పంచాయతీ కార్మికులు

నెలల తరబడి జీతాలు పెండింగ్‌తో ఆర్థిక ఇబ్బందులు

ప్రజాశక్తి-గన్నవరం: గ్రామ పంచాయతీల్లో పారిశుధ్య పనులు చేస్తున్న కార్మికులకు ఆకలి కేకలు తప్పడం లేదు. నెలల తరబడి వేతనాలు ఇవ్వకపోవడంతో అప్పులతో కాలం గడుపుతున్నారు. ప్రభుత్వాలు మారినా తమకు కష్టాలు తప్పడం లేదని అంటున్నారు. నెలల తరబడి వేతనాలు రాకపోవడంతో చిల్లర దుకాణాల్లో అప్పులు పెరిగిపోయి వాటిని తీర్చడానికి నూటికి ఐదు రూపాయలకు అప్పులు చేస్తున్నారు. ఎప్పటికైనా ప్రభుత్వం కనికరించి కార్మికులను పర్మినెంట్ చేయకపోతుందా అన్న ఆశతో ముందుకు సాగుతున్నారు. గన్నవరం మండలంలో 21 పంచాయతీలున్నాయి. వాటిలో పారిశుధ్య, నీటి సరఫరా, కరెంట్ రిపేర్లకు మొత్తం 200 మంది పనులు చేస్తున్నారు. కాంట్రాక్టు పద్ధతిలో నెలకు రూ.8 వేలు వేతనం ఇచ్చేలా ఒప్పందం కుదుర్చారు. నెలవారీగా వేతనాల బిల్లు పెట్టి పంచాయతీ కార్యదర్శులు నిధులు డ్రా చేసి వారికి ఇవ్వాలి. ఇంత వరకు బాగానే ఉన్నా.. వేతనాలు రెండు, మూడు నెలలకోసారి వస్తుండటంతో కార్మికులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. ఒక్కో కార్మికుడికి సగటు రెండు లలకు రూ.16 నుంచి రూ.17 వేలు రావాలి. పంచాయతీల్లో నిధులున్నా ఇవ్వడం లేదనే వాదనుంది. వేలల్లో వేతనాలు పెండింగ్ పడటంతో కార్మికుల బాధ వర్ణణాతీతంగా ఉంది. మైనర్ పంచాయతీల్లో పనులు చేసే వాళ్లు మరింత ఇబ్బంది పడుతున్నారు. సామాన్య కుటుంబాలకు చెందిన వారే కాంట్రాక్టు పనులు చేస్తున్నారు. ప్రభుత్వం ఇస్తున్న కిలో రూపాయి బియ్యం పోనూ మిగిలిన ఖర్చులన్నీ బయట కొనుగోలు చేయాల్సి ఉంది. కూరగాయలు, సరుకుల ధరలు పెరగడంతో కొనుగోలుకు అగచాట్లు పడుతున్నారు. ఇంట్లో పిల్లలను ఇబ్బంది పెట్టకూడదని అప్పులు తెచ్చి పెడుతున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం నెల వారిగా వేతనాలు చెల్లించడానికి సానుకూలంగా స్పందించాలని కోరుతున్నారు.

దుర్గంధంలో వనులు చేస్తున్నాం: శ్రీను

దుర్గంధంలో పనులు చేస్తున్నాం. తాము చేసే పనులు ఇంకెవరూ చేయలేరు. అయినా వేత నాలు సక్రమంగా ఇవ్వడం లేదు. ఆరోగ్య సమస్యలొస్తే ఆసుపత్రికి వెళ్లే పరిస్థితి లేదు. చేతి లో చిల్లి గవ్వ లేక ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్తున్నాం. వేతనాలు నెలవారీగా ఇస్తే ఇబ్బందులు ఉండవు.

నెల వారీగా వేతనాలు ఇవ్వాలి : రాజు

ప్రభుత్వం నెలవారీగా వేతనాలు చెల్లిస్తే తమకు ఇబ్బంది ఉండదు. నిత్యావసర వస్తువుల ధరలు పెరగడం తప్ప తగ్గడం లేదు. ఆ ధరలకు అనుగుణంగా వేతనాలు పెంచడం లేదు. దీంతో అప్పులే మిగులుతున్నాయి. అయినా భవిష్యత్తు ఉంటుందనే ఆశతో పనులు చేస్తున్నాం.

ప్రజాశక్తి
www.prajasakti.com
కృష్ణాజిల్లా
మంగళవారం
16 ఏప్రిల్ 2024

గన్నవరంలో ప్రలోభాల జోరు...

ప్రజాశక్తి-గన్నవరం

సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో గన్నవరం నియోజకవర్గంలో ధన ప్రవాహం బాగా పెరిగిపోతోంది. ప్రతి పార్టీలోని నాయకులను, పలుకుబడి కలిగిన వారిని తమ వైపుకు తిప్పుకునేందుకు ప్రధాన పార్టీల నేతలు ప్రలోభాలకు తెరస్తున్నారు. టిడిపి కూటమి, వైసిపి ఎక్కడికక్కడే పెద్దఎత్తున మద్యం, డబ్బు నిల్వలు చేస్తున్నారని విమర్శలు వస్తున్నాయి. పలు రూపాల్లోనూ నాయకులను ప్రలోభాలకు గురిచేస్తున్న పరిస్థితి ఉంది. అలాంటి వారిపై ఎన్నికల సంఘం నిఘా ఉంచాలి. ప్రజాస్వామ్య బద్ధంగా జరగాల్సిన ఎన్నికలు కార్పొరేట్ మయంగా మారిపోతున్నాయి. ప్రజా ఉద్యమాల నేతలను ఎదుర్కొనే పరిస్థితి లేక కొన్ని ప్రధాన పార్టీలు కోటేశ్వర్లకు టికెట్లను కట్టబెట్టాయి. కార్పొరేట్ నేతలకు ప్రజాబలం లేక, అడ్డదారులు తొక్కుతున్నారు. ప్రచారంలో భాగంగా తుదకు హారతి పట్టిన మహిళా ఓటర్లకు రూ.1000, ఆపైన కానుకలను ఇసిరేస్తూ తన ధనబలాన్ని ప్రదర్శిస్తున్నారు. గతంలో ఎన్నడూలేని కొత్త సంస్కృతిని తీసుకొస్తున్నారు. అంతా డబ్బుతోనే రాజకీయాలు నడిచేలా వ్యవహరిస్తున్నారు. అసమ్మతి నేతలను డబ్బుతో లొంగదీసుకోవడం, ఇతరత్రా తాయిలాలు ప్రకటించడం వంటి చర్యలకు ఉపక్రమిస్తున్నారు. గ్రామాలు, పట్టణాల్లో కొద్దిపాటి పలుకుబడిన నేతలుంటే వారితో సంప్రదింపులు చేయడం ద్వారా తమ వైపునకు తిప్పుకుంటున్నారు. ప్రలోభాల ఎర వేస్తున్నారు. కులాల వారీగా విడగొట్టి ప్రలోభాలు పెడుతున్నారు. ఎలాగైనా ఎన్నికల్లో అడ్డదారులు తొక్కి గెలవాలనే లక్ష్యంతో ముందుకు పోతున్నాయి. ఎన్నికలు సమీపిస్తున్న కొద్దీ బాపులపాడు, విజయవాడ రూరల్ మండలాల్లో ప్రధాన పార్టీలు తమ పట్టును సాధించడం కోసం వివిధ రూపాల్లో బహుమతులు, డబ్బు పంపిణీకి సిద్ధమయ్యాయి. అసెంబ్లీ సీటుకు కనీసం రూ.50 కోట్ల నుంచి రూ.100 కోట్లు ఖర్చు చేస్తున్నారనే ప్రచారం జరుగుతోంది. ఆయా పార్టీ గుర్తులతో కూడిన టీ షర్టులు, వాచీలు, ఫోన్లు, కండువాలు, దుస్తులను పంపిణీ చేస్తున్నారు. ఈ ప్రలోభాలు మరింత ఎక్కువ అయ్యే అవకాశం ఉంటుందని పరిశీలకులు భావిస్తున్నారు. వీటికి వ్యతిరేకంగా ప్రజాస్వామ్య బద్ధంగా ప్రజలు ఎన్నికల్లో ఓటు వేయాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందని ఎర్రజెండా ప్రజలను చైతన్యపరుస్తూ ప్రచారం సాగిస్తోంది.

సమావేశంలో మాట్లాడుతున్న ప్రసాద్

ఇండియా వేదిక అభ్యర్థులను గెలిపించుకోవాలి

- సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ప్రసాద్

ప్రజాశక్తి-కలెక్టరేట్ (కృష్ణా)

బిజెపి ప్రభుత్వం మతోన్మాదాన్ని సృష్టిస్తుందని, దాన్ని తిప్పికొట్టేలా ఇండియా వేదిక అభ్యర్థులను గెలిపించుకోవాలని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కెవివి ప్రసాద్ పిలుపునిచ్చారు. సోమవారం స్థానిక సిపిఐ కార్యాలయంలో నియోజకవర్గ కార్యదర్శి లింగం ఫిలిప్ అధ్యక్షతన సిపిఐ కృష్ణాజిల్లా విస్తృత సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం అన్ని రంగాలలో విఫలమైందన్నారు. మోడీ ప్రభుత్వం మతోన్మాదాన్ని రెచ్చగొడుతూ దేశాన్ని ఒక మతరాజ్యంగా ఉండాలని లౌకిక వ్యవస్థను కాలరాయాలని చూస్తుందన్నారు. ఎన్నికల సందర్భంగా బిజెపి మతోన్మాదానికి వ్యతిరేకంగా లౌకిక వ్యవస్థను కాపాడుకోవడానికి ఇండియా వేదిక అభ్యర్థులను బలపరచాలని కోరారు. విశాఖ ఉక్కును కాపాడుకోవాలని, నిత్యావసర వస్తువులు ధరలు పెరగకుండా ఈ ఎన్నికల సందర్భంగా అన్ని రాజకీయ పార్టీలు ప్రజల ముందు వాగ్దానాలు చేయాలని ఆయన అన్నారు. పేద ప్రజానీకానికి గుదిబండగా మారిన సిలిండర్ ధర రూ.500కు తగ్గించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో సిపిఐ జిల్లా కార్యదర్శి తాడిపర్తి తాతయ్య, సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి అడ్డాడ ప్రసాద్, ఏపీ సిపిఐ కంట్రోల్ కమిషన్ సభ్యులు మోదుమూడి రామారావు, పెనమలూరు సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి మున్నంగి నరసింహారావు, పెడన నియోజకవర్గం కార్యదర్శి పి ఉమాకాంతం, పామర్రు నియోజకవర్గ కార్యదర్శి సిహెచ్ శ్రీనివాసరావు, గుడివాడ నియోజవర్గ కార్యదర్శి జి ప్రకాష్, కృష్ణాజిల్లా రైతు సంఘం ఉపాధ్యక్షులు హనుమోలు సురేంద్రనాథ్, బెనర్జీ తదితరులు పాల్గొన్నారు.

అభ్యంతరకర పోస్టులపై చర్యలు

కృష్ణాజిల్లా ఎన్నికల అధికారి బాలాజీ

ప్రజాశక్తి-కలెక్టరేట్ (కృష్ణా)

సోషల్ మీడియాలో వచ్చే అభ్యంతరకర అసభ్యకరమైన పోస్టులపై చర్యలు తీసుకోవాలని కృష్ణాజిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ అధికారులను ఆదేశించారు. ఎన్నికలకు సంబంధించి మీడియా సర్టిఫికేషన్, మానిటరింగ్ కమిటీ (ఎంసీఎంసీ) సమావేశం జిల్లా కలెక్టర్ అధ్యక్షతన సోమవారం కలెక్టరేట్‌లో నిర్వహించారు. ఎన్నికలకు సంబంధించి ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియాలో ఇప్పటివరకు గుర్తించిన ఆయా పార్టీల ప్రచార ప్రకటనలు, పెయిడ్ న్యూస్ నివేదికపై కలెక్టర్ సమీక్షించారు. గుర్తింపు పొందిన రాజకీయ పార్టీలు వారి ప్రచార ప్రకటనలకు ఎంసీఎంసీ అనుమతులు జారీ గురించి కలెక్టర్ పలు సూచనలు చేశారు. ముఖ్యంగా సోషల్ మీడియా ప్లాట్ ఫామ్ లో అంటే యూట్యూబ్, ఫేస్‌బుక్, ట్విట్టర్, ఇంస్టాగ్రామ్, వాట్సాప్ లలో వచ్చే అభ్యంతరకర అసభ్యకరమైన పోస్టులను గుర్తించి వాటిని సంబంధిత రిటర్నింగ్ అధికారులతో పాటు సైబర్ క్రైమ్ టీంకు పంపి స్టేషన్ హౌస్ అధికారులు అవసరమైన చర్యలు తీసుకునేలా చూడాలన్నారు. సోషల్ మీడియాలో, సినిమా హాళ్లు, బల్క్ ఎస్ఎంఎస్‌లు, వాయిస్ మెసేజ్ లు, టీవీ ఛానల్స్, కేబుల్ ఛానల్స్ తదితర ఎలక్ట్రానిక్ మీడియాలో ఆయా రాజకీయ పార్టీలు, అభ్యర్థులు వారి ప్రచార ప్రకటనలకు ఎంసీఎంసీ ద్వారా తప్పనిసరిగా ముందస్తు అనుమతులు తీసుకోవాల్సి ఉంటుందన్నారు. ఎం సి ఎం సి అనుమతి లేకుండా సోషల్ మీడియాలో పెట్టే పోస్టులను వెంటనే తొలగించేలా సైబర్ క్రైమ్ సమన్వయంతో చర్యలు తీసుకోవాలన్నారు. ఈ సమావేశంలో డిఆర్ఓ కె చంద్రశేఖర రావు, మీడియా నోడల్ అధికారి, డిఐపిఆర్ఓ ఎం.వెంకటేశ్వర్ ప్రసాద్, ఎంసిఎంసి కమిటీ సభ్యులు నవీన్ కుమార్,రమేష్ చంద్ర, సునీల్, బీసీ సంక్షేమ అధికారి రమేష్, సైబర్ క్రైమ్ విభాగం సోషల్ మీడియా విభాగం సీఐ ఎల్. రమేష్, ఎస్ఐ పూర్ణ మాధురి తదితరులు పాల్గొన్నారు.

సిబ్బందికి కనీస సౌకర్యాలు కల్పించాలి

సాధారణ ఎన్నికల నిర్వహణకు సంబంధించి పోలింగ్ కేంద్రాల వద్ద పోలింగ్ సిబ్బందికి కనీస సౌకర్యాలు కల్పించాలని జిల్లా ఎన్నికల అధికారి జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్లో పోలింగ్ అధికారుల సంక్షేమం గురించి కలెక్టర్ సమావేశం నిర్వహించి పోలింగ్ కేంద్రాల వద్ద పోలింగ్ సిబ్బందికి కల్పించవలసిన కనీస సౌకర్యాలు గురించి చర్చించారు. సాధారణ ఎన్నికలకు మే 13న పోలింగ్ నిర్వహించనున్న సందర్భంలో పోలింగ్ విధులు కేటాయించిన ప్రీసైడింగ్ అధికారులు, ఏపీవోలు, ఓపిఓలు 12వ తేదీ సాయంత్రంలోగా ఆయా పోలింగ్ కేంద్రాలకు చేరుకుంటారని, 13వ తేదీ ఉదయం ఏడు గంటల నుంచి పోలింగ్ ప్రారంభమవుతుందని, వారికి ఆయా పోలింగ్ కేంద్రాల వద్ద తాగునీరు, స్నాక్స్, టాయిలెట్స్ వంటి కనీస సౌకర్యాలు కల్పించాలని ఐసిడిఎస్ అధికారులను కలెక్టర్ ఆదేశించారు. వేసవి కాబట్టి ఓ ఆర్ ఎస్ ప్యాకెట్లు, బేసిక్ మెడిసిన్స్ అందుబాటులో ఉంచాలని వైద్య అధికారులకు సూచించారు. ఈ సమావేశంలో డిఆర్వో కే చంద్రశేఖరరావు, పోలింగ్ అధికారుల సంక్షేమ నోడల్ అధికారి సువర్ణ పాల్గొన్నారు.

విజయవాడ పార్లమెంట్‌కు ఇద్దరు మహిళా నేతలు ప్రాతినిధ్యం

రెండుసార్లు గెలిచిన చెన్నుపాటి విద్య

చెన్నుపాటి విద్య

అచ్చమాంబ

రాష్ట్ర రాజకీయ రాజధానిగా పేరొందిన విజయవాడ పార్లమెంటరీ స్థానంలో ఇప్పటి వరకు ఇద్దరు మాత్రమే మహిళా నేతలు ఎన్నికయ్యారు. ఇక్కడ మహిళా ప్రజాప్రతినిధుల ప్రాతినిధ్యం తక్కువగా ఉంది. 1952 -57లో తొలి లోక్‌సభ మొదలుకుని ఇప్పటి వరకు 17 లోక్‌సభ ఎన్నికలు జరిగితే కేవలం రెండుసార్లు మాత్రమే ఇక్కడ నుండి మహిళలు ఎంపిగా గెలిచారు. ఆ ఖ్యాతి 1957-62 మధ్య కాంగ్రెస్ పార్టీ తరుపున డాక్టర్ కోమరాజు అచ్చమాంబకు, 1980-84 మధ్య అదే పార్టీ నుండి గెలిచిన చెన్నుపాటి విద్యకు దక్కింది. చెన్నుపాటి విద్య రెండుసార్లు మహిళా ఎంపిగా ఇక్కడి నుండి ప్రాతినిధ్యం వహించారు. 1991 తరువాత నుండి మహిళలెవరూ గెలుపొందలేదు. తాజాగా జరుగుతున్న 18వ లోక్‌సభ ఎన్నికల్లో సైతం ఈ నియోజకవర్గం నుండి మహిళా ఓటర్లే అత్యధికంగా ఉన్నారు. ప్రస్తుతం విజయవాడ ఎంపి నియోజకవర్గంలో మొత్తం 16 లక్షల 74 వేల 995 మంది ఓటర్లు ఉన్నారు. వీరిలో పురుష ఓటర్లు 8 లక్షల 17 వేల 484 మంది ఉండగా, మహిళా ఓటర్లు 8 లక్షల 57 వేల మంది 361 మంది ఉన్నారు. కానీ ప్రధాన రాజకీయ పార్టీలు పురుషులకే ప్రాధాన్యత ఇస్తున్నాయి తప్ప మహిళలను పరిగణనలోకి తీసుకోవడంలేదనే వాదనలు వినిపిస్తున్నాయి. గత ఐదు లోక్‌సభ ఎన్నికల నుండి పురుషుల కంటే మహిళా ఓటర్లే అత్యధికంగా ఉంటున్నారు. కానీ 2024 ఎన్నికల్లో కూడా ప్రధాన పార్టీల నుండి మహిళలకు ప్రాతినిధ్యం లేకుండా పోయింది. ప్రధానంగా వైసిపి నుండి సిట్టింగ్ ఎంపి కేశినేని శ్రీనివాస్ (నాని) ఎన్నికల బరిలో ఉంచగా, టిడిపి నుండి కేశినేని శివ సాయినాథ్ (చిన్ని) పోటీ చేస్తున్నారు. మహిళా ఓటర్లు చక్రం తిప్పగల సత్తా ఉన్న ఈ నియోజకవర్గంలో మాత్రం మహిళలకు సరైనరీతిలో ప్రాధాన్యత దక్కడం లేదనే చెప్పవచ్చు.

- ఎం.బి.నాథన్

ఇప్పటి వరకు విజయవాడ పార్లమెంట్ స్థానం నుండి గెలిచిన వారు వీరే

లోక్‌సభ కాలపరిమితి	ఎన్నికైన వారు	పార్టీ
1952-1957	హరీంద్రనాధ్ ఛటోపాధ్యాయ	స్వతంత్ర్య అభ్యర్థి
1957-1962	డాక్టర్ కొమ్మరాజు అచ్చమాంబ	కాంగ్రెస్
1962-1967	కె.ఎల్.రావు	కాంగ్రెస్
1967-1971	కె.ఎల్.రావు	కాంగ్రెస్
1971-1977	క.ఎల్.రావు	కాంగ్రెస్
1977-1980	జి.మురహరి	కాంగ్రెస్
1980-1984	చెన్నుపాటి విద్య	కాంగ్రెస్ ఐ
1984-1989	వడ్డే శోభనాద్రీశ్వరరావు	టిడిపి
1989-1991	చెన్నుపాటి విద్య	కాంగ్రెస్
1991-1996	వడ్డే శోభనాద్రీశ్వరరావు	టిడిపి
1996-1998	పర్వతనేని ఉపేంద్ర	కాంగ్రెస్
1998-1999	పర్వతనేని ఉపేంద్ర	కాంగ్రెస్
1999-2004	గద్దె రామమోహనరావు	టిడిపి
2004-2009	లగడపాటి రాజగోపాల్	కాంగ్రెస్
2009-2014	లగడపాటి రాజగోపాల్	కాంగ్రెస్
2104-2019	కేశినేని శ్రీనివాస్ (నాని)	టిడిపి
2019-2024	కేశినేని శ్రీనివాస్ (నాని)	టిడిపి

మేమంతా 'సిద్ధం'

గుడివాడ నాగవరప్పాడులో 'మేమంతా సిద్ధం' బస్సుయాత్ర సోమవారం దిగ్విజయంగా జరిగింది. వేలాది మంది ప్రజానీకంతో సభా ప్రాంగణం కిక్కిరిసిపోయింది. సభా వేదిక నిండిపోవడంతో నాగవరప్పాడు రోడ్లన్నీ సభకు వచ్చిన జనంతో నిండిపోయాయి. తొలుత గన్నవరంలోని కేసరపల్లి నుండి గుడివాడ సరిహద్దు అరిపిరాల మీదుగా గుడివాడ నియోజకవర్గంలోకి సిఎం జగన్ బస్సు యాత్ర మధ్యాహ్నం మూడు గంటలకు ప్రవేశించింది. పుట్టగుంట మీదుగా సాగిన బస్సుయాత్ర ఐదు గంటలకు సభా వేదిక వద్దకు చేరుకుంది.

గుడివాడ సభలో మాట్లాడుతున్న జగన్

కేసరపల్లిలో సిఎంను పరామర్శిస్తున్న వైసిపి నేతలు

కేసరపల్లి వద్ద జనసందోహం

ఎన్నికల్లో సరైన నిర్ణయం తీసుకోండి

- ప్రజా సమస్యలు పట్టణ పాలకులకు బుద్ధి చెప్పాలి
- ఎపి కౌలురైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి హరిబాబు

విజయవాడ రూరల్ మండలంలో పర్యటిస్తున్న సిపిఎం నాయకులు

ప్రజాశక్తి-గన్నవరం

రానున్న ఎన్నికల్లో ప్రజలు సరైన నిర్ణయం తీసుకోవాలని, ప్రజా సమస్యలు పట్టని పాలకులకు బుద్ధి చెప్పాలని ఎపి కౌలురైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి ఎం.హరిబాబు పిలుపునిచ్చారు. నిత్యం ప్రజలతో మమేకమై వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్న సిపిఎం అభ్యర్థులను గెలిపించాలని కోరారు. ఇండియా వేదిక బలపరిచిన సిపిఎం గన్నవరం అభ్యర్థి కళ్లం వెంకటేశ్వరరావు సోమవారం విజయవాడ రూరల్ మండలం పి.నైనవరం గ్రామంలో పర్యటించారు. పేదల ఇళ్లకు వెళ్లి వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. అర్హత ఉన్న ఇంకా ఇళ్ల స్థలాలు రాలేదని, రోడ్లు లేవని, లైట్లు వెలగడం లేదని మహిళలు ఆయన దృష్టికి తెచ్చారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం పని చేస్తానని రానున్న ఎన్నికల్లో సుత్తి, కొడవలి, నక్షత్రం గుర్తుకు ఓటు వేయాలని కోరారు. ఈ సందర్భంగా హరిబాబు మాట్లాడుతూ గన్నవరం నియోజకవర్గంలో పేద ప్రజలు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యల పరిష్కారానికి వైసిపి, టిడిపి ప్రభుత్వాలు తగిన ప్రాధాన్యత ఇవ్వలేదన్నారు. పేదలకు ఇళ్ల స్థలాలు ఇవ్వడంలో రాజకీయ మోసాలు జరిగాయని, అధికార పార్టీకి చెందిన కొంతమంది నాయకులు పేదలకు ఇల్లు రాకుండా చేశారని మండిపడ్డారు. గ్రామాల్లో సరైన రోడ్లు లేవని, ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇస్తామని చెప్పిన ప్రస్తుత వైసిపి, గతంలో టిడిపి నిర్లక్ష్య వైఖరి అవలంబించాయని విమర్శించారు. గత ఐదు సంవత్సరాలుగా స్థానిక సంస్థలకు ప్రభుత్వం నిధులు ఇవ్వని కారణంగా లైట్లు కూడా వేయలేని దుస్థితి ఉందన్నారు. సమస్యలు పరిష్కారం కావాలంటే ఎర్రజెండాకు ఓట్లు వేసి గెలిపించాలని కోరారు. ముఖ్యంగా దేశాన్ని నాశనం చేసేందుకు సిద్ధమైన బిజెపిని ఓడించేందుకు ప్రజలు సిద్ధం కావాలన్నారు. సిద్ధం పేరుతో బస్సు యాత్రలు నిర్వహిస్తున్న జగన్, ప్రజాగళం పేరుతో సభలు నిర్వహిస్తున్న చంద్రబాబు ఇద్దరూ బిజెపితో దోస్తీ కట్టి ముందుకు వెళుతున్నట్లు చెప్పారు. నీతివంతమైన రాజకీయాలు చేస్తున్న సిపిఎంకు అండగా నిలవాలన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఆంజనేయులు, రంగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ప్రజల దృష్టిని మళ్లించేందుకే 'రాళ్ల' రాజకీయం

- ఘర్షణలను రెచ్చగొడుతున్న పార్టీలను తిరస్కరించండి
- సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు బాబూరావు

రైల్వే అండర్ బ్రిడ్జి వద్ద నిరసన తెలుపుతున్న సిపిఎం నాయకులు

ప్రజాశక్తి-అజిత్‌సింగ్‌నగర్

రాష్ట్ర ప్రయోజనాలను అందరూ కలిసి తుంగలో తొక్కుతున్నారని, ఈ స్థితిలో ప్రజల దృష్టిని మళ్లించడానికి 'రాళ్ల' రాజకీయం ప్రారంభించారని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు సిహెచ్.బాబూరావు విమర్శించారు. విజయవాడ వాంబేకాలనీలో సిపిఎం, సిపిఐ నేతలు సోమవారం పాదయాత్ర నిర్వహించారు. వాంబే కాలనీ రైల్వే అండర్ బ్రిడ్జి నిర్మాణంలో పాలకుల వైఫల్యాన్ని నిరసిస్తూ ఆందోళన నిర్వహించారు. తక్షణమే రైల్వే అండర్ బ్రిడ్జి నిర్మించాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా బాబూరావు మాట్లాడుతూ రాజకీయాల్లో భౌతిక దాడులు తగవన్నారు. ఘర్షణలను రెచ్చగొడుతున్న పార్టీలను ఎన్నికల్లో తిరస్కరించాలన్నారు. ప్రధానంగా వైసిపి, టిడిపిలు ఘర్షణతో సెంట్రల్ నియోజకవర్గంలో శాంతిభద్రతలు దిగజార్చుతున్నాయని అన్నారు. పరస్పర సవాళ్లతో వాతావరణాన్ని కలుషితం చేస్తున్నారన్నారు. ప్రజా సమస్యలను పక్కదారి పట్టిస్తున్నారని విమర్శించారు. సిఎం పర్యటన సందర్భంగా విద్యుత్ కోతలు, ఇంటర్నెట్ కనెక్షన్లు తొలగించడం, చెట్లు నరికి వేయడం తదితర అనేక చర్యలతో ప్రజలు ఇబ్బందులు పడ్డారన్నారు. వాంబే కాలనీలో ఇళ్ల పట్టాలిస్తామని టిడిపి, వైసిపి మోసగించాయన్నారు. వైసిపి ఉత్తుత్తి పట్టాలతో ప్రజలను మభ్యపరిచిందని విమర్శించారు. అద్దెలకున్న వారికి ఇళ్లు ఇవ్వకుండా, డిస్నీలాండ్ స్థలంలో కబేళా నిర్మించడం తలపెట్టడం దారుణమన్నారు. కాలనీ ఏర్పడి దశాబ్దాలు గడిచిన రైల్వే అండర్ బ్రిడ్జి నిర్మించలేకపోయారని విమర్శించారు. కార్పొరేట్లకు దోచి పెట్టేందుకు ప్రజలపై విద్యుత్ భారాలు మోపేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కుట్ర పన్నుతున్నాయన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల చేతిలో విద్యుత్ నియంత్రణ మండలి పావుగా మారిందన్నారు. ప్రజా సమస్యలు ఎజెండాగా పని చేసే సిపిఎంకు రానున్న ఎన్నికల్లో మద్దతు తెలపాలని కోరారు. ఈ పాదయాత్రలో కె.శ్రీదేవి, కె.దుర్గారావు, రమణారావు, పీరు సాహెబ్, సిహెచ్ శ్రీనివాస్, కుమారి, అప్పన్న తదితరులు పాల్గొన్నారు. 27వ డివిజన్ దుర్గాపురంలో మహిళా సంఘం ఆధ్వర్యంలో బాబూరావు విజయాన్ని కాంక్షిస్తూ మహిళలు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. సుత్తి కొడవలి నక్షత్రం గుర్తుకు ఓటు వేయాలని కోరారు.

27వ డివిజన్‌లో ప్రచారంలో పాల్గొన్న మహిళా సంఘాల నేతలు

అగ్ని ప్రమాదాల నివారణపై అవగాహన

ప్రజాశక్తి - కంచికచర్ల : రాష్ట్ర విపత్తు స్పందన, అగ్నిమాపక సేవల శాఖ ఆధ్వర్యంలో అగ్నిమాపక వారోత్సవాలలో భాగంగా రెండో రోజు సోమవారం ఫైర్ స్టేషన్ అధికారి పి.శ్రీనివాసరావు, అధ్వర్యంలో కంచికచర్ల, జుజ్జూరు రోడ్డులో బస్‌స్టాండ్‌లో, అగ్ని. ప్రమాదాల నివారణపై అవగాహన కల్పించారు. అగ్ని ప్రమాదం సంభవిస్తే తీసుకోవాల్సిన జాగ్రత్తలు వివరించారు. ముఖ్యంగా మహిళలు వంటగదిలో జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. ఆర్‌టిసి బస్‌స్టాండ్, అల్పాలలో ఫైర్‌కు సంబంధించిన ఎప్పటికప్పుడు జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. అనుకోకుండా మాల్స్‌లో అగ్నిప్రమాదం ఏర్పడితే అక్కడ తీసుకోవలసి ముందస్తు జాగ్రత్తలు వారికి వివరించి అవగాహన కల్పించారు. సెంటర్‌లో కూరగాయల షాపులు, చిల్లర దుకాణాదారులకు అగ్నిప్రమాదం జరిగితే ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని వారికి అవగాహన కల్పించింది. ఫైర్ జరిగినప్పుడు ముందు జాగ్రత్తలు తీసుకున్న వెంటనే ఫైర్ స్టేషన్‌కు ఫోన్ చేయాలని వారికి సూచించారు. ఈ కార్యక్రమంలో అగ్ని మాపక అధికారి పి.శ్రీనివాసరావు, బి.శ్రీను, ఎస్‌కె.తాజుద్దీన్, బి.సంజయ్ వర్మ, షేక్ సుభాని, శీలం శ్రీనివాస్, జి.రాజశేఖర్, జి.జీవన్, ఎం.అశోక్, తదితరులు పాల్గొన్నారు.

అగ్నిమాపక వారోత్సవాలు

ప్రజాశక్తి - విసన్నపేట : స్థానిక బస్టాండ్‌లో అగ్నిమాపక వారోత్సవాల్లో భాగంగా ప్రయాణికులకు, సిబ్బందికి అగ్నిప్రమాదాలు సంభవించి నప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి తెలిపారు. ఫైర్ ఆఫీసర్ నానిక ఆధ్వర్యంలో అగ్నిమాపక సిబ్బంది కరపత్రాలు పంపిణీ చేశారు.

అక్రమ లే అవుట్లు ధ్వంసం

ప్రజాశక్తి - కంచికచర్ల : కంచికచర్ల గ్రామ పరిధిలో ఎలాంటి అనుమతులు లేకుండా వేసిన అక్రమ లే అవుట్‌లను సిఆర్‌డిఎ అధికారులు సోమవారం ధ్వంసం చేశారు. స్థానిక మార్కెట్ యార్డ్ వెనుక వైపు అనుమతులు లేకుండా అక్రమంగా వేసిన లేఅవుట్ ధ్వంసం చేశారు. సిఆర్‌డిఎ కమిషనర్ వివేక్ యాదవ్ ఆధ్వర్యంలో సిఆర్‌డిఎ అధికారులు టిపిఒ వెంకయ్య ఇన్‌స్పెక్టర్ ఆదిత్య తదితర సిబ్బంది జెసిబితో అక్రమ లేఔట్లలో రోడ్లు, రాళ్లు ధ్వంసం చేశారు.

మంచినీటి సమస్యపై కమిషనర్‌కు వినతి

ప్రజాశక్తి - వన్‌టౌన్ : పశ్చిమ నియోజకవర్గంలోని 50వ డివిజన్ గొల్లపాలెం గట్టు, మహంతిపురం వాటర్ సప్లై సమస్యలు పరిష్కరించాలని, పాడైన కాల్వలు మరమ్మతులు చేయాలని సోమవారం మున్సిపల్ కమిషనర్ స్విప్నల్ పుండ్కర్ దినకర్‌కు సిపిఎం ఫ్లోర్ లీడర్, 50వ డివిజన్ కార్పొరేటర్ బోయి సత్యబాబు వినతిపత్రం అందించారు. ఆలేటి వారి వీధి మేకల వారి వీధిలో మంచినీటి సరఫరా మెరుగుపరచాలని, దాసాంజనేయ వీధి ఇంటర్ కనెక్షన్ మార్పు చేసి మంచినీటి సరఫరా ఇవ్వాలని. గుండా బత్తుల అయ్యా అచ్చయ్య వీధి బంక కామరాజు వీధి అప్పలస్వామి వీధి నన్నేసాహెబ్ వీధిలో కొత్త వాటర్ లైన్‌కి హౌస్ కలెక్షన్లు మార్పు చేయాలని, వేసవికాలం మంచినీటి ఇబ్బందులు త్వరగా పరిష్కరించి లీకేజీ పైపులు మార్చి కొత్త పైపులైన్ వేయాలని కోరారు. సమస్యలపై కమిషనర్ తగు చర్యలు తీసుకుంటామని తెలిపారని చెప్పారు.

కమిషనర్‌కు వినతిపత్రం ఇస్తున్న సత్యబాబు

ఎన్నికల సిబ్బందితో జెసి సమీక్ష

ప్రజాశక్తి - మైలవరం : సార్వత్రిక ఎన్నికలు నిర్వహిస్తున్న పలు బృందాలతో సోమవారం స్థానిక లక్కిరెడ్డి హనిమిరెడ్డి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జాయింట్ కలెక్టర్, మైలవరం రిటర్నింగ్ అధికారి డాక్టర్ సంపత్ కుమార్ సోమవారం సమీక్ష సమావేశం నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఏప్రిల్ 18 నుంచి నామినేషన్ల స్వీకరణ నేపథ్యంలో అందరూ అప్రమత్తంగా ఉండాలని, విధుల్లో అలసత్వం, బాధ్యతారాహిత్యం కనపరచొద్దని హెచ్చరించారు. ఎటువంటి అనివార్య సంఘటనలు చోటు చేసుకోకుండా సమర్ధవంతంగా పనిచేయాలన్నారు. హోమ్ ఓటింగ్, పోస్టల్ బ్యాలెట్ గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో విజయవాడ ఎసిపి, మైలవరం నియోజకవర్గం ఎఇఆర్‌ఒలు, ఎంపిడిఒలు, ఎంసిసి టీమ్‌లు, ఎఇఒ, సెక్టార్ ఆఫీసర్లు, సెక్టార్ పోలీసు ఆఫీసర్లు, పాల్గొన్నారు.

మాట్లాడుతున్న జాయింట్ కలెక్టర్ సంపత్ కుమార్

బిజెపి కూటమి అభ్యర్థులను ఓడించండి : డి.వి.కృష్ణ

ప్రజాశక్తి - జగ్గయ్యపేట: బిజెపి పొత్తులను తొత్తులుగా చేస్తూ బిజెపి ఉమ్మడి అభ్యర్థులను ఓడించి, ఇండియా వేదిక అభ్యర్థులను గెలిపించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి డి.వి.కృష్ణా పిలుపునిచ్చారు. పట్టణంలోని డివిఆర్ నగర్‌లో సిపిఎం సుందరయ్య భవన్‌లో సోమవారం నియోజకవర్గస్థాయి సిపిఎం సభ్యులు సానుభూతిపరులతో సమావేశం నిర్వహించారు. వత్సవాయి మండల సిపిఎం కార్యదర్శి తమ్మినేని రమేష్ అధ్యక్షత వహించారు. ముఖ్యఅతిథిగా డివి కృష్ణా మాట్లాడుతూ ప్రధానమంత్రి మోడీ జనదళ్ అకౌంట్‌లో రూ.15 లక్షలు వేస్తానని, సంవత్సరానికి రెండు కోట్ల ఉద్యోగాలు కల్పిస్తానని, నిత్యావసర వస్తువుల ధరలు, డీజిల్, పెట్రోల్, గ్యాస్ ధరలు తగ్గిస్తానని చెప్పి ఏ ఒక్క హామీని అమలు చేయలేదన్నారు. ఇటీవల కాలంలో జరిగినటువంటి పెద్ద స్కాం అయినా ఎలక్ట్రోల్ బాండ్లను బయటపెట్టాలని సిపిఎం సుప్రీంకోర్టుకు సైతం వెళ్లిందని అయినప్పటికీ ఎస్‌బిఐ బ్యాంక్ కొంత సమయాన్ని కావాలని కోరినప్పటికీ మరల సుప్రీంకోర్టు ఆదేశాలతో ఎస్‌బిఐ బ్యాంక్ ఎలక్ట్రోల్ బాండ్లను బయటపెట్టిందన్నారు. ఇటీవల బిజెపి విడుదల చేసిన మేనిఫెస్టో అబద్దాల మ్యానిఫెస్టోని తెలిపారు. దేశంలో అత్యంత ప్రమాదకరమైన రాజకీయ విధానాలతో వచ్చిన పార్టీ బిజెపి అన్నారు. మళ్ళీ మోడీ అధికారంలోకి వస్తే భారత రాజ్యాంగాన్ని రద్దు చేస్తుందని, మతోన్మాద, మనువాద సిద్ధాంతాన్ని అమలు చేస్తుందన్నారు. మణిపూర్ ముఖ్యమంత్రి బీరెన్ సింగ్ మా రాష్ట్రంలో ఇవి సర్వసాధారణమని మాట్లాడటం అత్యంత దారుణం అన్నారు. ఎన్‌డిఎ కూటమి అభ్యర్థులను ఓడించి, ఇండియా కూటమి అభ్యర్థులను గెలిపించాలని పిలుపునిచ్చారు. రాజధానికి 32 వేల ఎకరాలు అవసరం లేదని, రాజధాని నిర్మాణానికి 2,200 ఎకరాలు చాలని ఆనాడే సిపిఎం చెప్పిందని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల పట్టణ కార్యదర్శి సోమోజు నాగమణి, సిపిఎం సీనియర్ నాయకులు చిరుమామిళ్ల హనుమంతరావు, సిపిఎం నాయకులు ధారా నాగేశ్వరరావు, కాకనబోయిన లింగారావు, కోటా కష్ణ, దంతాల వెంకటేశ్వర్లు, షేక్ గౌస్‌మియా తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న డి.వి.కృష్ణా

అంబేద్కర్ జయంతి వేడుకలు

విజయవాడ : 7వ డివిజన్ మొగల్రాజపురం బందుల దొడ్డి సెంటర్‌లో అంబేద్కర్ జయంతి వేడుకలు నిర్వహించారు. కెవిపిఎస్ నగర నగర ప్రథమ అధ్యక్షులు, ట్రేడ్ యూనియన్ నాయకులు గుండిమెడ ఏసుదాసు 17వ వర్ధంతి నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు దడాల సుబ్బారావు, కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి జి.నటరాజ్, అంబేద్కర్, గుండిమెడ ఏసుదాసు పటానికి నివాళులర్పించారు. కెవిపిఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అంద్రమాల్యాద్రి, జిల్లా అధ్యక్షులు జి.క్రాంతికుమార్ మాట్లాడారు. తూర్పు సిటీ అధ్యక్షుడు శ్యాంబాబు, సిపిఎం తూర్పు సిటీ కమిటీ సభ్యులు పి.మురహరి, కెవిపిఎస్ నాయకులు పాల్గొన్నారు. ఎస్‌ఆర్‌ఆర్ అండ్ సివిఆర్ ప్రభుత్వ డిగ్రీ కాలేజీలో ఉన్న అంబేద్కర్ విగ్రహం వద్ద ఇంటిలెక్చువల్, మాచవరం వాకర్స్ అసోసియేషన్ సభ్యుల ఆధ్వర్యంలో అంబేద్కర్ జయంతి నిర్వహించారు. ముఖ్య అతిథిగా విజయవాడ చీఫ్ మెట్రోపాలిటీన్ జడ్జి రాజశేఖర్ హాజరయ్యారు. కళాక్షేత్రం ఎదురుగా ఉన్న అంబేద్కర్ విగ్రహానికి ఇండియన్ అంబేద్కర్ సొసైటీ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ ఉప్పులేటి తారకప్రసాద్ పూలమాల వేసి నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు టి.వెంకటేష్, డాక్టర్ బి.రామకృష్ణ, నేతాజి, తదితరులు పాల్గొన్నారు.

ఎ.కొండూరు : చీమలపాడులో ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో వేడుకలు నిర్వహించారు. ఎం.డి.జానీ, మేకల జాన్, కొర్లపాటి రవీంద్ర, తదితరులు పాల్గొన్నారు.

కెవిపిఎస్ ఆధ్వర్యంలో అంబేద్కర్ జయంతి వేడుకలు

బిజెపి వారిని ప్రశ్నించండి : సిపిఐ అభ్యర్థి



ప్రజాశక్తి - వన్‌టౌన్ : ఓట్ల కోసం తమ ఇంటి వద్దకు వచ్చే బీజేపీ అభ్యర్థిని రాష్ట్రానికి ఎందుకు ప్రత్యేక హోదా ఇవ్వలేదు అని నిలదీయాలని, నిత్యం ప్రజల మధ్య ఉండే కమ్యూనిస్టు పార్టీ అభ్యర్థిని గెలిపిం చండి. విజయవాడ పశ్చిమ నియోజకవర్గంలో సంపన్నులకు, సామాన్యుడికి మధ్యే పోటీ...' అని ఇండియా వేదిక బలపరిచిన విజయవాడ పశ్చిమ నియోజకవర్గ సిపిఐ అభ్యర్థి జి.కోటేశ్వరరావు పిలుపునిచ్చారు. ఆయన సోమవారం స్థానిక 50వ డివిజనులో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి ప్రజా సమస్యలు తెలుసుకుని, పరిష్కారానికి కషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా జి.కోటేశ్వరరావు మాట్లాడుతూ కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ, రాష్ట్రంలో అధికారంలో ఉన్న వైసీపీ కూడా రాష్ట్రానికి తీవ్ర అన్యాయం చేశాయని మండిపడ్డారు. హోదా ఇస్తామన్న బీజేపీ, తెస్తామన్న వైసీపీ రెండు పార్టీలు ప్రజలను ఘోరంగా మోసం చేశాయని ఆగ్రహం వ్యక్తంచేశారు. సీపీఎం కార్పొరేటర్ బోయి సత్యబాబు మాట్లాడుతూ నిత్యావసర సరుకుల నుంచి విద్యుత్, పెట్రోల్, డీజిల్, గ్యాస్ వంటి అన్ని ధరలను పెంచడంతో పాటు ప్రభుత్వ రంగ సంస్థలను కార్పొరేట్లకు అమ్మేస్తున్న, బ్యాంకులను లూటీ చేస్తున్న బీజేపీని, దానికి ఊడిగం చేస్తున్న వైసీపీని ఓడిరచాలని కోరారు. ధరలు తగ్గాలన్నా.. విజయవాడ నగరం అభివద్ధిచెందాలన్నా... కమ్యూనిస్టులనుగెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు బి.రాజు, జీ. నాగ, కాంగ్రెస్ పార్టీ నాయకుడు జీ. శ్రీనివాస్, కార్యదర్శి వర్గ సభ్యులు తాడి పైడియ్య, చేకూరి రాజేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

బిజెపి కూటమి పార్టీలను ఓడించాలి : సిపిఎం

ప్రజాశక్తి - వీరులపాడు : మండల కేంద్రంలో సిపిఎం పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం సోమవారం ఉదయం పల్లికంటి బాబు అధ్యక్షతన నిర్వహించారు. సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎన్‌సిహెచ్.శ్రీనివాస్ మాట్లాడారు. టిడిపి కూటమి ఉమ్మడి పార్టీలను ఓడించాలని ఆయన పిలుపునిచ్చారు. బిజెపి వస్తే రాజ్యాంగాన్ని పూర్తిగా మార్చేస్తారని రాబోయే రోజుల్లో మరోసారి ఎన్నికలు ఉండవని ప్రజాస్వామ్యాన్ని కాపాడుకోవాలంటే మతతత్వ బిజెపిని ఓడించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కోట కళ్యాణ్, మండల కార్యదర్శి చాట్ల రవి,, సీనియర్ నాయకులు ఒట్టి కొండ పార్థసారథి, కోడూరు విశ్వేశ్వరరావు, రమేష్ ప్రసాద్, లాల్ అహ్మద్ గౌస్ పాల్గొన్నారు.

మాట్లాడుతున్న సామినేని, కృష్ణయ్య

సిఎంపై దాడికి ఖండన

ప్రజాశక్తి - జగ్గయ్యపేట: సిఎం జగన్మోహన్ రెడ్డిపై జరిగిన దాడిని రాజ్యసభ సభ్యులు ఆర్.కృష్ణయ్య, ప్రభుత్వవిప్ సామినేని ఉదయభాను, బీసీ నేతలు తీవ్రంగా ఖండించారు. బీసీల ఆత్మీయ సమావేశాన్ని పురస్కరించుకొని సోమవారం జగ్గయ్యపేట పట్టణ మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్రరావు గృహంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో వారు మాట్లాడుతూ ప్రజాభిమానంతో ఎదురుకోలేని చంద్రబాబు హత్య రాజకీయాలకు పాల్పడుతున్నాడని దానికి నిదర్శనం గత రాత్రి విజయవాడలో ముఖ్య మంత్రి జగన్మోహన్ రెడ్డి పై జరిగిన దాడియే అందుకు నిదర్శనం అన్నారు. కోట్లాదిమంది ప్రజలు, అభిమానులు, కార్యకర్తలు ఆశీస్సులు ఆయనకు ఉన్నాయని తెలిపారు.

ఆర్థికసాయం

ప్రజాశక్తి - విస్సన్నపేట : భర్తను కోల్పోయి కొన్ని సంవత్సరాలుగా క్యాన్సర్ వ్యాధితో బాధపడుతున్న బంక భాగ్యమ్మను పరామర్శించి ఆమె కుమార్తె వివాహానికి కేశినేని శివనాథ్ (చిన్ని) రూ.20వేలు, వల్లభనేని గిరి (ఎన్‌ఆర్‌ఐ) రూ.10 వేలు ఆర్థికసాయం చేశారు. వారి కుటుంబానికి అండగా ఉంటామని టిడిపి నాయకులు డాబా శీను, మట్టా వేణు, రాయల సుబ్బారావు, కవులూరి రాజా, మర్రిబోయిని చిన్నోడు, తదితరులు పాల్గొన్నారు.

వైసిపిలోనే గుర్తింపు : ఎంపి

ప్రజాశక్తి - మైలవరం : ఎస్‌సి ఎస్‌టిలకు వైసిపిలోనే గుర్తింపు లభిస్తుందని, బాపట్ల ఎంపి నందిగామ సురేష్ అన్నారు. స్థానిక వైసిపి కార్యాలయంలో సోమవారం మైలవరం నియోజకవర్గ అభ్యర్థి సన్నాల తిరుపతిరావు ఆధ్వర్యంలో ఎస్‌సి, ఎస్‌టిలతో ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత పాదయాత్ర సమయంలో సిఎం జగన్ ఇచ్చిన హామీలన్నింటిని అమలు చేశారని త్వరలో జరిగే ఎన్నికల్లో కూడా వైసిపికి ఓటు వేసి సీఎం జగన్ గెలిపించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. వైసిపిలోనే ఎస్‌సి, ఎస్‌టిలకు రక్షణ ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి రావెల కిషోర్ బాబు, స్థానిక ప్రజాప్రతినిధులు వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఇంటర్‌లో జడ్‌పిహెచ్ ప్లస్ విద్యార్థినుల ప్రతిభ

ప్రజాశక్తి - అవనిగడ్డ : అవనిగడ్డలోని జడ్‌పి హెచ్ఎస్ ప్లస్ విద్యార్థినులు ఇంటర్మీడియట్ పరీక్షా ఫలితాలలో ఉత్తమ ఫలితాలు సాధించారని ప్రధానోపాధ్యాయులు తెలిపారు. మద్దాల శ్వేత సిఇసి మొదటి ఏడాది పరీక్షల్లో 368 మార్కులు ప్రథమస్థానంతో జిల్లాలోనే జెడ్పీహెచ్ఎస్ ప్లస్ పాఠశాలల్లో తమ పాఠశాలకు ప్రథమ స్థానం లభించినట్లు ఈ పాఠశాల నుండి మొత్తం ఐదుగురు విద్యార్థులు పరీక్షలకు హాజరుకాగా నూటికి నూరు శాతం ఫలితాలు సాధించినట్లు తెలిపారు. విద్యార్థినులను అభినందించారు.

పెండింగ్ జీతాలు వెంటనే చెల్లించాలి

అధికారులకు సిఐటియు నేతల వినతి

ప్రజాశక్తి - మచిలీపట్నం రూరల్ : మచిలీపట్నం మున్సిపల్ ఔట్ సోర్సింగ్ కార్మికులకు పెండింగ్‌లో ఉన్న కొత్తజీతం, పండగ బోనస్, వెంటనే చెల్లించాలని ఏపీ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ కృష్ణా జిల్లా గౌరవ అధ్యక్షులు బూర సుబ్రహ్మణ్యం మున్సిపల్ అధికారులను డిమాండ్ చేశారు. సోమవారం ఉదయం రాష్ట్రవ్యాప్త యూనియన్ పిలుపులో భాగంగా మున్సిపల్ ఆఫీసు వద్ద నిరసన చేసి అనంతరం కమిషనర్ బాపిరాజుకు వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా బూర సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ మచిలీపట్నం మున్సిపల్ కార్పొరేషన్‌లో పనిచేస్తున్న మున్సిపల్ ఔట్ సోర్సింగ్ కార్మికులకు 512 మంది పనిచేస్తున్నారు. మార్చిలో కొత్త జీతాలు ఇప్పటి వరకు చెల్లించని పరిస్థితి ఉందన్నారు. సిఐటియు మండల కార్యదర్శి సిహెచ్.జైరావు మాట్లాడుతూ మచిలీపట్నం మున్సిపల్ పరిధిలో అవుట్ సోర్సింగ్ కార్మికులుగా పనిచేస్తున్న వారు 2019 నుండి 2023 వరకు సుమారుగా 15 మంది కార్మికులు మృతిచెందారని, ఇంత వరకు నష్టపరిహారం ఇవ్వలేదని అన్నారు. ఈ కార్యక్రమంలో

వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

ఏపీ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ కష్ణా జిల్లా కార్యదర్శి డి.నాగమల్లేశ్వరరావు,యూనియన్ న్నగర అధ్యక్షులు సిహెచ్ బుల్లెమ్మ,జిల్లా కమిటీ సభ్యులు సంగం రెడ్డి కోటేశ్వరరావు, వై.విజయ, సంతోష్ రావు, టౌన్ నగర ఉపాధ్యక్షులు టి వెంకటేశ్వరరావు, కమిటీ సభ్యులు బి.సుబ్బారావు, వై.దుర్గ ప్రసన్నుడు, ఓ సూరి శ్రీనివాసరావు, పి.సుశీల తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తికి గాయాలు

ప్రజాశక్తి - తిరువూరు : తిరువూరులోని ఆంధ్రా తెలంగాణ (ముత్తగూడెం) అంత రాష్ట్ర చెక్ పోస్టు వద్ద కారు, ట్రాక్టర్ ఢీకున్న సంఘటనలో ఒకరి పరిస్థితి విషమంగా ఉంది. పెనుబల్లి మండలం కందిమల్లవారి బంజర్‌కు చెందిన తన్నీరు బాలకృష్ణ, కొడుకు జగన్‌తో కలిసి ట్రాక్టర్‌ను తిరువూరులో రిపేరు చేయించుకుని ఇంటికి వెళు ండగా భద్రాచలం వైపు నుండి వస్తున్న కారు చెక్ పోస్టు వద్ద ట్రాక్టర్‌ను బలంగా ఢీకొట్టింది. దీనితో బాలకృష్ణ తలకు తీవ్ర గాయమవడంతో పరిస్థితి విషమంగా మారింది. జగన్‌కు స్వల్ప గాయాలయ్యాయి. బాలకృష్ణను మెరుగైన చికిత్స కోసం కుటుంబ సభ్యులు విజయవాడ తరలించారు. కారు ఎయిర్ బెలూన్స్ ఓపెన్ కావడంతో దానిలో ప్రయాణిస్తున్న ఏరుకోపాడుకు చెందిన ఇద్దరూ సురక్షితంగా బయట పడ్డారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

దుర్గమ్మ హుండీ ఆదాయం రూ. 2.76 కోట్లు

ప్రజాశక్తి - వన్‌టౌన్ : శ్రీ దుర్గామల్లేశ్వర స్వామి వార్ల దేవస్థానం, ఇంద్రకీలాద్రి, దుర్గమ్మ హుండీ లెక్కింపు సోమవారం మహా మండపం అరో అంతస్తులో జరిగింది. 19 రోజులకు నగదు రూ.2,76,11,524లు, బంగారం: 478 గ్రాములు, వెండి:4 కేజీల 830 గ్రాములు యాత్రికులు హుండీ ద్వారా సమర్పించుకున్నారు. విదేశీ కరెన్సీలు అమెరికా – 1451 డాలర్లు, ఓమన్ – 1 రియాల్స్, యూ.కే – 20 పౌండ్లు, ఇంగ్లాండ్ – 110 పౌండ్లు, ఆస్ట్రేలియా – 10 డాలర్లు, కెనెడా – 85 డాలర్లు, యురో– 5 యూరోలు, సింగపూర్ – 2 డాలర్లు, యూ ఏ ఈ – 110 దిర్హామ్స్, కువైట్ – 0.25 దినార్, కతర్‌జి – 7 రియాల్స్, సౌదీ – 8 రియాల్స్, మలేషియా – 1 రింగేట్లను భక్తులు సమర్పించారు. ఆన్ లైన్ ఈ – హుండీ ద్వారా రూ.70, 541లు భక్తులు చెల్లించుకున్నారు. హుండీ లెక్కింపులో ఆలయ కార్యనిర్వాహణాధికారి కె.ఎస్.రామరావు, సహాయ కార్యనిర్వాహణాధికారులు, దేవాదాయ శాఖ అధికారులు, ఆలయ సిబ్బంది, ఎస్ పి ఎఫ్, వన్‌టౌన్ పోలీసు సిబ్బంది, భవానీ సేవాదారులు పాల్గొని పర్యవేక్షించారు.

సేవా కార్యక్రమాలతో ప్రజల్లో ఉంటా : శ్రీనివాస్

ప్రజాశక్తి - అవనిగడ్డ : అవనిగడ్డ అసెంబ్లీ సీటు రాకపోయినా ప్రజల్లోనే ఉండి సేవా కార్యక్రమాలు నిర్వహిస్తానని ప్రముఖ పారిశ్రామికవేత్త విక్కుర్తి శ్రీనివాస్ హామీ ఇచ్చారు. ఆదివారం ఆయన అభిమానులతో అవనిగడ్డలోని తన స్వగృహం వద్ద ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సేవే లక్ష్యంగా రాజకీయాల్లోకి అడుగు పెట్టానని సీటు రాకున్నా ప్రజల హదయాల్లో నిలిచి నైతిక విజయం సాధించానని అన్నారు. జనసేన తరపున అవనిగడ్డ టికెట్టు ఆశించి సమీకరణల నేపథ్యంలో సీటు కోసం కృషి చేసినట్లు తెలిపారు ఇందులో తనకు అండగా నిలిచిన ప్రజలను ఎన్నటికీ మరువబోనని అన్నారు. ఈ సందర్భంగా పలువురు అభిమానులు ఆయనను ఇండిపెండెంట్‌గా బరిలోకి దిగాలని సూచించినట్లు తెలిపారు. దీనిపై శ్రీనివాస్ స్పందిస్తూ చిన్న స్థాయి నుంచి నేడు 10 మందికి సహాయం చేసే స్థితికి చేరుకున్నానని రాజకీయాల ద్వారా ప్రజలకు సేవ చేయాలని ఈ ప్రాంత అభివద్ధిలో భాగస్వామ్ని కావాలని

ర్యాలీలో శ్రీనివాస్, యువకులు

కోరుకుంటున్నట్లు తెలిపారు. తన తండ్రి విక్కు ర్తి వీర రాఘవయ్య జ్ఞాపకార్థం నడుస్తున్న చారిటీ సంస్థ ద్వారా విస్తృతంగా సేవలు అందిస్తానన్నారు అనంతరం బైక్ ర్యాలీ నిర్వహించారు. శ్రీనివాస సహాయంతో వివిధ సంస్థల్లో ఉద్యోగాలు పొందిన యువత ఈ ర్యాలీలో పాల్గొన్నారు.

రావివారిపాలెంలో జన సంకల్ప యాత్ర

ప్రజాశక్తి - మోపిదేవి : మోపిదేవి గ్రామపంచాయతీ పరిధిలోని రావివారిపాలెంలో జన సైనికులు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. జన సంకల్పయాత్ర నాలుగో రోజు రావివారి పాలెం గ్రామంలో ఇంటింటికి తిరుగుతూ బిజెపి, టిడిపి, జనసేన ఉమ్మడి అభ్యర్థులుగా మచిలీపట్నం పార్లమెంటు అభ్యర్థి వల్లభనేని బాలసౌరి, అవనిగడ్డ నుండి మండలి బుద్ధ ప్రసాద్‌ని గాజు గ్లాసు గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని కరపత్రాలు పంపిణీ చేశారు.

టిడిపి ఇంటింటి ప్రచారం

ప్రజాశక్తి - హనుమాన్ జంక్షన్ : గ్రామాల్లో సీసీరోడ్లు, ఎస్ఈడీ లైట్లతో కూడిన కనీస మౌలికసాదుపాయాలు కల్పించాలంటే టీడీపీతోనే సాధ్యమని టీడీపీ అధ్యక్షుడు బేతా శేషుకుమార్ తెలిపారు. బాపులపాడు మండలం ఆరుగొలను గ్రామ టీడీపీ, జనసేన కమిటీల ఆధ్వర్యంలో సోమవారం ఇంటింటికీ ప్రచారం నిర్వహించారు. టీడీపీ కూటమి ప్రకటించిన సూపర్ సిక్స్ పథకాలు, ఎన్డీఏ కూటమి ప్రకటించిన పథకాల గురించి ప్రజలకు వివరిస్తూ కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో తుమ్మల బ్రహ్మజీ, అనిల్ కుమార్, వీరం రాంబాబు, జనసేన నాయకులు లబ్బా శంకరం, తదితరులు పాల్గొన్నారు.

నిరుద్యోగ సమస్యలు పరిష్కరిస్తాం

యార్లగడ్డ సతీమణి జ్ఞానేశ్వరి

ప్రజాశక్తి - హనుమాన్ జంక్షన్ : ఐటీ సంస్థలు తెచ్చి నిరుద్యోగ సమస్యలు యార్లగడ్డ వెంకట్రావ్ పరిష్కరిస్తారని ఆయన సతీమణి జ్ఞానేశ్వరి అన్నారు. మండల కేంద్రమైన బాపులపాడు లోని హనుమాన్ నగర్లో సోమవారం సాయంత్రం జనసేన, బీజేపీ నాయకులతో కలిసి ఆమె ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఇంటింటికీ తిరుగుతూ టీడీపీ కూటమి ప్రకటించిన సూపర్సెక్స్ పథకాలు, ఎన్డీఏ కూటమి ప్రకటించిన పథకాల గురించి ప్రజలకు వివరిస్తూ కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జనసేన నియోజకవర్గం సమన్వయకర్త చలమలశెట్టి రమేష్ బాబు, రాష్ట్ర టీడీపీ ఆర్గనైజింగ్ సెక్రటరీ చిరుమామిళ్ల సూర్యం, రాష్ట్ర మహిళా ప్రధాన కార్యదర్శి మూల్పూరి సాయి కళ్యాణి, గుండపనేని ప్రసాద్ భార్గవ్, అశోక్, జయరాణి పాల్గొన్నారు.

టిడిపి కరపత్రాలు పంపిణీ

కంకిపాడులో టిడిపి ప్రచారం

మచిలీపట్నంలో కొల్లు ప్రచారం

కంకిపాడు : పెనమలూరు నియోజకవర్గం టిడిపి శాసనసభ ఉమ్మడి అభ్యర్థి బోడె ప్రసాద్ ఆదేశం మేరకు చంద్రబాబు సూపర్ సిక్స్ పథకాలు ఇంటింటికి ప్రచారం నిర్వహిం చారు. సోమవారం కంకి పాడులో సాయిబాబా గుడి ప్రాంతంలో 175 బూత్‌లో జరిగింది. ఈ కార్యక్రమంలో బూత్ ఇంచార్జి కొండా నాగేశ్వరావు, గోగినేని వెంకటరమణా రావు యూనిట్ ఇంచార్జి పులి శ్రీనివాసరావు, స్థానికులు పాల్గొన్నారు. **జాశక్తి మచిలీపట్నం రూరల్ :** మచిలీపట్నం మండలం పొట్లపాలెం, పోతేపల్లి జ్యుయలరీ పార్కులో బాబు ష్యూరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమం లో బాగంగా తెదేపా జనసేన బిజెపి ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి కొల్లు రవీంద్ర పాల్గొని ఇంటింటికీ తిరుగుతూ కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జనసేన ఇన్‌చార్జి బండి రామకృష్ణ, తలారి సోమశేఖర్, తదితరులు పాల్గొన్నారు.

బుద్ధ ప్రసాద్ సతీమణి ప్రచారం

ప్రజాశక్తి - అవనగడ్డ : నాకాయలంక మండల పరిధిలోని సంగమేశ్వరం శంకరాపురం పాత ఉపకాల గ్రామాల్లో అవనిగడ్డ నియోజకవర్గం జనసేన పార్టీ అభ్యర్థి మండలి బుద్ధ ప్రసాద్ సతీమణి విజయలక్ష్మి ఆధ్వర్యంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు సోమవారం ఆ గ్రామాలలో విజయలక్ష్మి జనసేన టిడిపి నాయకులు కార్యకర్తలతో కలిసి ఇంటింటికి వెళ్లి గాజు గ్లాస్ గుర్తుకు ఓటు వేయాలని మండలి బుద్ధ ప్రసాద్ వల్లభనేని బాలశౌర్లను గెలిపించాలని ప్రచారం చేశారు.

మత సామరస్యానికి ప్రతీక ఈద్ మీలాప్

ప్రజాశక్తి - హనుమాన్ జంక్షన్ : మత సామరస్యానికి ప్రతీక ఈద్ మిలాప్ అని జమాతే రాష్ట్ర అధ్యక్షులు మహమ్మద్ రఫీక్ అన్నారు. హనుమాన్ జంక్షన్ ఐసిఎం హైస్కూల్ అవరణలో జమాతే హింద్ ఆధ్వర్యంలో ఈద్ మిలాఫ్ వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన సభలో ముఖ్య అతిథిగా పాల్గొన్న రఫీక్ మాట్లాడుతూ తల్లిదండ్రులను పుజించలేని గౌరవించలేని జన్మ నిరర్థకమన్నారు. పండుగలు ఆ జాతి విలువలకు కొలమానాలని అన్నారు. షేక్ నసీర్ సాహెబ్ ఏర్పాట్లు పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో ఎండి కరిముద్దిన్, షేక్ అదాం, జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత మారుబొయిన కోటేశ్వరరావు, పవిత్ర గ్రంథం ఖురాన్‌ను ముఖ్యులకు అందించారు. ఇఫ్తార్ విందును ఏర్పాటు చేశారు.

పార్టీల్లోకి చేరికలు

ప్రజాశక్తి - రెడ్డిగూడెం : ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి సమక్షంలో రెడ్డిగూడెం టిడిపి మాజీ జడ్‌పిటిసి పాలంకి విజయలక్ష్మి, మండల తెలుగు యువత మాజీ అధ్యక్షులు పాలంకి సురేష్ రెడ్డి, కోర్లికొండ వెంకటరమణ (బిసి నాయకులు) వైసిపిలో చేరారు. **జగ్గయ్యపేట:** మండలంలోని కె.అగ్రహారం గ్రామానికి చెందిన యాదవుల గ్రామ పెద్ద ఆవుల ఎర్ర గురవయ్య టిడిపిలో చేరారు. పట్టణంలోని 24వ వార్డు మిట్టగూడెం బజారుకు చెందిన ఈద్గా కమిటీ మాజీ ప్రెసిడెంట్ అబ్దుల్ రజాక్ (సైదా) టిడిపిలో చేరారు.

నేడు అగ్నికుల క్షత్రియుల సమావేశం

ప్రజాశక్తి - అవనిగడ్డ : మంగళవారం అవనిగడ్డ ఎన్నారై వికాస్‌లో అగ్నికుల క్షత్రియుల ఆత్మీయ సమ్మేళనం నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. వైసిపి బిసి సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి నాగిడి సాంబశివరావు వివరాలు తెలిపారు. సోమవారం అవనిగడ్డ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సాంబశివరావు మాట్లాడారు. 40 వేల మందికి పైగా అగ్నికుల క్షత్రియులు ఉన్నట్లు సాంబశివరావు చెప్పారు. ఎంపి వెంకట రమణ, ఎంఎల్‌ఏ సింహాద్రి రమేష్‌బాబు, వైసిపి మచిలీపట్నం ఎంపి అభ్యర్థి అభ్యర్థి డాక్టర్ సింహాద్రి చంద్రశేఖర రావు పాల్గొంటారని చెప్పారు.

ప్రతిభ చూపిన విద్యార్థులకు అభినందన

ప్రజాశక్తి - వన్‌టౌన్ : కెబిఎన్ కళాశాలలో ఇంటర్మీడియట్ విద్యార్థులు అద్భుతాలు సృష్టిస్తున్నారని ఆ కళాశాల కార్యదర్శి తూనికుంట్ల శ్రీనివాసు అన్నారు. ఇటీవల ఇంటర్మీడియట్ పరీక్షా ఫలితాల్లో అత్యధిక మార్కులు సాధించి ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు అభినందన కార్యక్రమాన్ని ఆ కళాశాల కమిటీ కార్యాలయంలో సోమవారం నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సీనియర్ ఇంటర్ సిఎస్ఇ గ్రూప్‌కు సంబంధించి మంగం హర్షిణి (988), దేవనబోయిన భూమిక (988) మార్కులు సాధించి రాష్ట్రంలోనే ముందు భాగాన ఉన్నారని పేర్కొన్నారు. సీనియర్ ఇంటర్ ఏ అండ్ టీ గ్రూప్‌కు చెందిన పేపకాయల మేరీ (963), పీతా భానుప్రకాష్‌రెడ్డి (963) మార్కులు సాధించి రాష్ట్రంలో ముందు భాగాన ఉన్నారని చెప్పారు. జూనియర్ ఏ అండ్ టీ గ్రూప్‌కు సంబంధించి మోకా జాషువా (487), పుతి కుసుమకుమారి (487) మార్కులు సాధించారని రాష్ట్రంలోనే ముందు భాగంలో ఉన్నారని వివరించారు. జూనియర్ ఎంపీసీలో 470 మార్కులకుగానూ ఎం.శ్రీవైష్ణవి (465), సిహెచ్.తేజశ్వి (465), జూనియర్ బైపిసిలో 440 మార్కులకుగానూ స్మితాషా (432), పి.లావణ్య

(424)లు సాధించారని పేర్కొన్నారు. సీనియర్ ఎంపీసీలో వెయ్యి మార్కులకు పి.మనోజ్‌కుమార్ (986), ఎన్.గగనశ్రీ (984), ఏ శ్రావ్యశ్రీ (982) సీనియర్ బైపీసీలో తన్నయిమధుశ్రీ (976), జే నోబుల్‌గాడ్‌ఫ్రే (974) మార్కులు సాధించారని వివరించారు. వీరంతా కేవలం కొద్దిమంది విద్యార్థులు తాము సాధించిన విజయాలని పేర్కొన్నారు. విద్యార్థులు సర్వతోముఖాభివృద్ధికి అన్ని విధాలుగా తమ కళాశాల పాటు పడుతుందన్నారు. తొలుత విద్యార్థులను సత్కరించారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వి.నారాయణరావు, జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ టీ భాగ్యకుమార్ ఫైన్ డైరెక్టర్ ఎస్ శ్రీహరి తదితరులు పాల్గొన్నారు.

సిఎంను కలిసిన కాలవ

ప్రజాశక్తి - కంచికచర్ల : సిఎం జగన్‌ను కంచికచర్లకు చెందిన సీనియర్ నాయకులు కాలవ వాసుదేవరావు సోమవారం కలిశారు. బస్సుయాత్ర విడిది చేసిన కృష్ణాజిల్లా కేసరపల్లి క్యాంపు వద్ద నందిగామ ఎమ్మెల్యే డాక్టర్ మొండితోక జగన్మోహన్‌రావు, ఎమ్మెల్సీ అరుణ్ కుమార్, పార్టీ రీజనల్ కో ఆర్డినేటర్ ఆళ్ల అయోధ్యరామిరెడ్డితో కలిసి కాలవ వాసుదేవరావు ముఖ్యమంత్రిని మర్యాదపూర్వకంగా కలిశారు.

జగన్ జోలికి వస్తే సహించం

వైసిపి పశ్చిమ అభ్యర్థి ఆసిఫ్

ప్రజాశక్తి - వన్‌టౌన్ : టిడిపి, జనసేన, బిజెపి కూటమికి దమ్ముంటే ప్రజా క్షేత్రంలో తేల్చుకుందాం రండి... ఓటమి భయంతో సీఎం జగన్‌పై హత్యాయత్నం చేయడం సిగ్గుచేటు...

ప్రచారంలో షేక్ ఆసిఫ్

జగన్ జోలికి వస్తే సహించం' అని వైసిపి విజయవాడ పశ్చిమ నియోజకవర్గ అభ్యర్థి షేక్ ఆసిఫ్ అన్నారు. ఆయన సోమవారం 50వ డివిజన్‌లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి సమస్యలు తెలుసుకుని పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఐదేళ్లగా సిఎం వైఎస్ జగన్ పాలనలో అందిన సంక్షేమ పథకాల లబ్ధి గురించి వివరించి ఓట్లు అభ్యర్థించారు. ఈ సందర్భంగా ఆసిఫ్ మీడియాతో మాట్లాడుతూ ఓటమి భయంతోనే చంద్రబాబు, లోకేశ్, పవన్ కళ్యాణ్ ఇష్టానుసారంగా మాట్లాడుతూ తమ పార్టీ కార్యకర్తలను రెచ్చగొడుతూ ప్రజాస్వామ్య వ్యవస్థను మచ్చ తెచ్చేలా భౌతికదాడులకు పురిగొల్పుతున్నారని మండిపడ్డారు. 14 ఏళ్లు ముఖ్యమంత్రిగా ఉన్న చంద్రబాబుకు చెప్పుకోవడానికి తాను చేసిన ఒక్క మంచి పని కూడా లేకపోవడంతో ప్రజలను రెచ్చగొట్టి లబ్ధి పొందాలని చూస్తున్నారని మండిపడ్డారు. పవన్ కళ్యాణ్ తన స్థాయిని మరిచి, సీఎం స్థాయిని గౌరవించకుండా అడ్డగోలుగా మాట్లాడుతున్నారని, అన్నారు. 50వ డివిజన్ ఇన్‌ఛార్జ్ బంక విజయమ్మ, కార్పొరేటర్లు చలపతిరావు, అప్పాజీ, కోటిరెడ్డి, నాయకులు దేవి పలమాంబ పాల్గొన్నారు.

వెలంపల్లిని పరామర్శించిన పోతిన

ప్రజాశక్తి - వన్‌టౌన్ : రాళ్లదాడిలో గాయ పడిన వెలం పల్లి శ్రీనివాస రావును వైసిపి పశ్చిమ నాయకులు పోతిన

మహేష్ సోమవారం పరామర్శిం చారు. వెలంపల్లి నివాసంలో ఆయనను కలిశారు. మహేష్ వెంట జల్లి రమేష్, బొట్ట సాయికుమార్, నెమల సంజీవరావు, సుభాని భాను, సోమీ మహేష్ ఉన్నారు.

25 నుండి ఇంటర్నేషనల్ ఫిడే చెస్ టోర్నీ

ప్రజాశక్తి - ఎడ్యుకేషన్ : స్పార్క్స్ చెస్ అకాడమి ఆధ్వర్యంలో ఈనెల 25 నుండి 30వ తేదీ వరకు కానూరులోని షామ్‌రాక్ ఇంటర్నేషనల్ స్కూల్ నందు మొదటి ఇంటర్నేషనల్ ఓపెన్ ఫిడే రేటింగ్ చెస్ టోర్నమెంట్ - 2024 నిర్వహించనున్నట్లు స్కూల్ ప్రిన్సిపాల్ డాక్టర్ భారతి దర్ తెలిపారు. కానూరులోని స్కూల్ కాన్ఫరెన్స్ హాల్‌లో చెస్ టోర్నమెంట్‌కు సంబంధించి పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమం సోమవారం ఉదయం జరిగింది. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ రాష్ట్రంలో తొలిసారిగే జరిగే ఫిడే ఇంటర్నేషనల్ చెస్ టోర్నమెంట్‌కు తమ స్కూల్ ఆతిథ్య మివ్వడం ఆనందంగా ఉందని తెలిపారు. పూర్తిస్థాయి ఎయిర్ కండీషన్ హాల్‌లో పోటీలు జరుగుతాయని అందుకు సంబంధించిన ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. పోటీలలో పాల్గొనే క్రీడాకారులకు ఉచిత భోజన సదుపాయం కల్పించనున్నట్లు తెలిపారు. 400 మందికిపైగా క్రీడాకారులు పాల్గొననున్నారని ఇప్పటికే 300 మంది రిజిస్ట్రేషన్ చేయించుకున్నారని తెలిపారు. శ్రీలంక, జింబాబ్వే, బంగ్లాదేశ్, అమెరికాతో పాటు ఇండియా నుండి ప్రముఖ చెస్ క్రీడాకారులు పాల్గొంటారని తెలిపారు. పది రౌండ్లలో పోటీలు జరుగుతాయని తెలిపారు. విజేతలకు 51 నగదు బహుమతులు, 103 ట్రోఫీలు ఉంటాయని మొత్తం రూ.5 లక్షలు నగదు బహుమతులు ఉంటాయన్నారు. చెస్

పోటీల్లో పాల్గొనే క్రీడాకారులు ఈనెల 20వ తేదీలోగా ఎంట్రీలను పంపవచ్చని తెలిపారు. గడువు తేదీ తరువాత ఈనెల 24వ తేదీ వరకు రు. 500లు అదనపు రుసుముతో రిజిస్ట్రేషన్ చేయించుకోవచ్చని తెలిపారు. చెస్ గ్రాండ్ మాస్టర్, ఉమెన్ గ్రాండ్ మాస్టర్, ఇంటర్నేషనల్ మాస్టర్, ఉమెన్ ఇంటర్నేషనల్ హాస్టర్స్‌కు పోటీల్లో పాల్గొనేందుకు ఎటువంటి ప్రవేశ రుసుం లేదని ఇతరులకు నామమాత్రమపు రుసుము ఉంటుందని తెలిపారు. టోర్నమెంట్‌కు చీఫ్ ఆర్బిటర్‌గా ఇంటర్నేషనల్ ఆర్బిటర్ జి.వి.కుమార్ వ్యవహరిస్తారని తెలిపారు. పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమంలో విజయవాడ చెస్ మాస్టర్ ఎ.రామకృష్ణ, చెస్ కోచ్ ప్రవీణ్ పాల్గొన్నారు.

ఇంటర్‌లో అన్ అకాడమీ విద్యార్థి ప్రతిభ

ప్రజాశక్తి - హెల్త్ యూనివర్సిటీ : అన్ అకాడమి విజయవాడ సెంటర్‌లో చదివిన మధుసూధన్ రెడ్డి ఇంటర్ పబ్లిక్ పరీక్షలలో 99.15 శాతం సాధించాడని సెంటర్ హెడ్ కె.ఎస్.రావు ఒక ప్రకటనలో తెలిపారు. ఇంటర్మీడియట్ ఎడ్యుకేషన్ ఇటీవల ప్రకటించిన ఫలితాలలో మెరిట్ లిస్టులో నగరంలోని అన్ అకాడమి విద్యార్థులు ఉన్నారన్నారు. క్రమశిక్షణ, చక్కటి ప్రిపరేషన్, ఖచ్చితమైన ప్రణాళిక, సమయపాలనతో కూడిన ప్రిపరేషన్ కారణంగానే మంచి ఫలితాన్ని సాధించాడని తెలిపారు. విద్యార్థుల కృషితో పాటు ఉపాధ్యాయుల విద్యా బోధన, తల్లిదండ్రుల సహకారం వల్లనే మంచి ఫలితాన్ని సాధించినట్లు తెలిపారు.

డాక్టర్ పరమానంద్ శుక్లాకు మూడు అవార్డులు

ప్రజాశక్తి - ఎడ్యుకేషన్ : కానూరులోని షామ్‌రాక్ ఇంటర్నేషనల్ స్కూల్ హిందీ ఉపాధ్యాయులు డాక్టర్ పరమానంద్ శుక్లాకు అత్యంత ప్రతిష్టాత్మ కమైన మూడు అవార్డు లను అందుకున్నారు. హిందీ భాషలో విశేష కృషి చేయంతో పాటు హిందీ భాషాభివృద్ధి చేసిన కృషితో పాటు విద్యా రంగ అభివృద్ధికి చేసిన వివిధ కార్యక్రమాలకు గానూ మూడు అవార్డులను సాధించినట్లు డాక్టర్ పరమానంద్ శుక్లా తెలిపారు. సహారా ఛారిటబుల్

ట్రస్టు సంస్థ 'డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ సేవా రత్న సమ్మాన్ - 2024' పురస్కారాన్ని అందజేసినట్లు తెలిపారు. విద్యా రంగంలో విశేష కృషి చేసిన వారికి ఈ అవార్డును అందజేస్తారన్నారు. వర్డీ వెల్‌నెస్ ఫౌండేషన్ సంస్థ దేశ, విదేశాల్లో ప్రముఖులకు వివిధ రంగాల్లో విశిష్ట సేవ చేస్తున్న వారికి 'నేషనల్ ప్రెస్టేజ్ అవార్డు - 2024'ను అందజేస్తారని ఆ అవార్డు తనకు రావడం చాలా ఆనందంగా ఉందని తెలిపారు. హిందీ విద్యా బోధనలో విశేష అనుభవం, హిందీ కవిగా కూడా ఎన్నో కవితల ద్వారా చైతన్యం కల్పించిన శుక్లా పరమానంద్‌కు ' బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్‌లో కూడా చోటు సంపాదించారని దీనికి సంబంధించిన పత్రాన్ని కూడా ఈనెల 14వ తేదీన పురస్కారం పోస్టు ద్వారా అందచేశారని తెలిపారు.

కమిటీ సభ్యురాలిగా డాక్టర్ రావి శారద

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : భారతదేశ ప్రభుత్వ సాంస్కృతిక మంత్రిత్వ శాఖ నేతృత్వంలో ఇటీవల ఏర్పాటుచేసిన డెవలప్‌మెంట్ ప్లాన్ ఫర్ పబ్లిక్ లైబ్రరీస్ ఇన్ ఇండియా విజన్ ఫర్ 2047 కమిటీ సభ్యురాలిగా నగరానికి చెందిన డాక్టర్ రావి శారదను ఎంపికచేశారని ఆంధ్రప్రదేశ్ గ్రంథాలయ సంఘం ఉపాధ్యక్షులు వి.కేశవరావు ఒక ప్రకటనలో తెలిపారు. డాక్టర్ రావి శారద ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్ గ్రంథాలయ సంఘం ప్రధాన కార్యదర్శిగా ఉన్నారన్నారు. రావి శారద గత నాలుగు దశాబ్దాలుగా ఆంధ్రప్రదేశ్ సంఘ ప్రధాన కార్యదర్శిగా బాధ్యతలు నిర్వహిస్తూ సంఘ పక్షాన వెలువడుతున్న గ్రంథాలయ సర్వస్వం మాసపత్రికకు సంపాదకురాలిగా ఉన్నారన్నారు. పాతూరి నాగభూషణం గ్రంథాలయ శిక్షణాలయం ప్రిన్సిపాల్‌గా, సర్వోత్తమ గ్రంథాలయ సంఘం కార్యదర్శిగా రాష్ట్రంలో పౌర గ్రంథాలయ రంగ అభివృద్ధికి విశేష కృషి చేస్తున్నారన్నారు. అనేక జాతీయ, రాష్ట్ర గ్రంథాలయ మహా సభలను నిర్వహించడమే కాక, పౌర గ్రంథాలయ రంగంలో విశేష ప్రతిభతో జాతీయ స్థాయిలో తనకంటూ ఒక గుర్తింపు సాధించారన్నారు. ఇది తెలుగు వారికి గర్వకారణమన్నారు.

కళాకారుడు మృతి

ప్రజాశక్తి - తిరువూరు : తిరువూరుకు చెందిన కళాకారుడు టేకు బాలకృష్ణ (65) గుండె పోటుతో సోమ వారం ఆయన నివాసంలో మృతి చెందారు. కళా రంగంలో స్నేహ శాంతి కల్చరల్ అసోసి

యేషన్ ఏర్పాటు చేసి పలు సాంఘిక సేవా కార్యక్రమాలు నిర్వహించారు. గ్యాస్ కంపెనీలో సుదీర్ఘకాలంగా పనిచేసి గ్యాస్ బాలకృష్ణగా పేరు తెచ్చుకున్నారు. ప్రస్తు తం ఆయన వైసిపి నాయకుడిగా ఉన్న ఆయన తిరువూరు ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి అభివృద్ధి కమిటీ డైరెక్టర్‌గా కొనసాగుతున్నారు. ప్రజానాట్య మండలి జిల్లా నాయకులు సాంబారు వెంకటేశ్వర్లు, వైసిపి తిరువూరు నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ నల్లగట్ల స్వామిదాస్, వైసిపి నాయకులు శీలం నాగ నర్సిరెడ్డి, గత్తం నాగేశ్వ రరావు, కాలసాని నాగేశ్వరరావు, తదితరులు బాలకృష్ణ మతికి సంతాపం వ్యక్తం చేశారు.

శ్రీ చైతన్య విద్యార్థులకు బంగారు పతకాలు

ప్రజాశక్తి - వన్‌టౌన్ : ఇంటర్నేషనల్ టాలెంట్ సెర్చ్ ఒలంపియాడ్ సెకండ్ లెవెల్‌లో శ్రీ చైతన్య విద్యార్థులు విజయభేరి మోగించారు. ఐఎన్‌టిఎస్ఇ సెకండ్ లెవెల్‌లో మొత్తం 185 మంది విద్యార్థులు పాల్గొనగా వీరిలో ఒకరికి ట్యాబు, ముగ్గురికి స్మార్ట్ వాచ్‌లు, నలుగురికి స్పెషల్ ప్రైజ్,

14 మందికి గోల్డ్ మెడల్స్ దక్కించుకున్నారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ కె.సునీత ఇంతటి ఘన విజయాన్ని సాధించిన శ్రీ చైతన్య విద్యార్థులను అభినందన కార్యక్రమం సోమవారం పాఠశాలలో జరిగింది. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ సునీత మాట్లాడుతూ ఇంతటి ఘన విజయానికి కారణమైన శ్రీ చైతన్య కరిక్యులం మేనేజ్మెంట్, ప్రణాళిక, ఉపాధ్యాయుల కేరింగ్ ,విద్యార్థులను అన్ని రంగాల్లో అభివృద్ధి చెందేలా చేసిందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఈ జిఎం మురళీకృష్ణ, ఆర్ వి రాజేష్, కో- ఆర్డినేటర్ సురేష్ బాబు, డీన్ నరేష్, ప్రిన్సిపాల్ కె.సునీత, ఇచ్చార్చి, ఉపాధ్యాయులు పాల్గొని విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేశారు.

టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శిగా ఎం. ఎస్.బేగ్

ప్రజాశక్తి - వన్‌టౌన్ : టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శిగా ఎంఎస్‌బేగ్‌ను నియమిం చారు. పార్టీ రాష్ట్ర అధ్యక్షులు అచ్చెన్నాయుడు, జాతీయ కార్యదర్శి నారా లోకేష్, జిల్లా అధ్యక్షులు నెట్టం రఘురామ్, విజయవాడ పార్లమెంట్ అభ్యర్థి కేశినేని శివానాద్ చిన్ని చంద్రబాబు ఆదేశాల మేరకు నియమించారు.

టిడిపిలో చేరిక

ప్రజాశక్తి - గన్నవరం : గన్నవరం మండలం కొండపావులూరు గ్రామానికి చెందిన వైసిపి కన్వీనర్ కంచర్ల లక్ష్మణ్ రావు(పండు), వార్డు సభ్యులు గజగంటి వేణు వైసిపిని వీడి టిడిపిలో చేరారు. వారికి కండువా కప్పి పార్టీలోకి సాదరంగా గన్నవరం నియోజకవర్గ టిడిపి కూటమి ఎంఎల్‌ఏ అభ్యర్థి యార్లగడ్డ వెంకట్రావు ఆహ్వానించారు.

ప్రజాశక్తి
ప్రతి అక్షరం... ప్రజల పక్షం
పుట్టినరోజు, వివాహ వేడుక, పదవీ విరమణ, జయంతి, వర్ధంతి, శ్రద్ధాంజలి మరియు వీటిల్ మొదలగు అన్నిరకాల ప్రకటనలకై...
మీ బంధు మిత్రులకు తక్కువ సమయంలో సమాచారం తెలపాలంటే తక్కువ ఖర్చుతో ప్రకటనలకై మీ సమీపంలోని ప్రజాశక్తి కార్యాలయంలో గానీ లేదా క్రింది నెంబర్‌కు గానీ సంప్రదించగలరు.
సెల్ నెం: 94900 99530, 94900 99218
విజ్ఞప్తి
స్థానిక వార్తలతో పాటు, జాతీయ, అంతర్జాతీయ వార్తలు, విశ్లేషణ సమాహారం... ప్రజాశక్తి. చందా దారులుగా చేరండి.
94900 99218, 9490099530 నెంబర్లను సంప్రదించండి.

జగన్ జోలికి వస్తే సహించం

వైసిపి పశ్చిమ అభ్యర్థి ఆసిఫ్

ప్రచారంలో షేక్ ఆసిఫ్

ప్రజాశక్తి - వన్‌టౌన్ : టిడిపి, జనసేన, బిజెపి కూటమికి దమ్ముంటే ప్రజా క్షేత్రంలో తేల్చుకుందాం రండి... ఓటమి భయంతో సీఎం జగన్‌పై హత్యాయత్నం చేయడం సిగ్గుచేటు... జగన్ జోలికి వస్తే సహించం' అని వైసిపి విజయవాడ పశ్చిమ నియోజకవర్గ అభ్యర్థి షేక్ ఆసిఫ్ అన్నారు. ఆయన సోమవారం 50వ డివిజన్‌లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి సమస్యలు తెలుసుకుని పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఐదేళ్లుగా సిఎం వైఎస్ జగన్ పాలనలో అందిన సంక్షేమ పథకాల లబ్ధి గురించి వివరించి ఓట్లు అభ్యర్థించారు. ఈ సందర్భంగా ఆసిఫ్ మీడియాతో మాట్లాడుతూ ఓటమి భయంతోనే చంద్రబాబు, లోకేశ్, పవన్ కళ్యాణ్ ఇష్టానుసారంగా మాట్లాడుతూ తమ పార్టీ కార్యకర్తలను రెచ్చగొడుతూ ప్రజాస్వామ్య వ్యవస్థకు మచ్చ తెచ్చేలా భౌతికదాడులకు పురిగొల్పుతున్నారని మండిపడ్డారు. 14 ఏళ్లు ముఖ్యమంత్రిగా ఉన్న చంద్రబాబుకు చెప్పుకోవడానికి తాను చేసిన ఒక్క మంచి పని కూడా లేకపోవడంతో ప్రజలను రెచ్చగొట్టి లబ్ధి పొందాలని చూస్తున్నారని మండిపడ్డారు. పవన్ కళ్యాణ్ తన స్థాయిని మరిచి, సీఎం స్థాయిని గౌరవించకుండా అడ్డగోలుగా మాట్లాడుతున్నారని, అన్నారు. 50వ డివిజన్ ఇన్‌ఛార్జ్ బంక విజయమ్మ, కార్పొరేటర్లు చలపతిరావు, అప్పాజీ, కోటిరెడ్డి, నాయకులు దేవి పలమాంబ పాల్గొన్నారు.

వెలంపల్లిని పరామర్శించిన పోతిన

ప్రజాశక్తి - వన్‌టౌన్ : రాళ్లదాడిలో గాయపడిన వెలంపల్లి శ్రీనివాస రావును వైసిపి పశ్చిమ నాయకులు పోతిన మహేష్ సోమవారం పరామర్శిం చారు. వెలంపల్లి నివాసంలో ఆయనను కలిశారు. మహేష్ వెంట జల్లి రమేష్, బొట్ట సాయికుమార్, నెమల సంజీవరావు, సుఖాసి భాను, సోమీ మహేష్ ఉన్నారు.

డాక్టర్ పరమానంద్ శుక్లాకు మూడు అవార్డులు

ప్రజాశక్తి - ఎడ్యుకేషన్ : కానూరులోని షామ్‌రాక్ ఇంటర్నేషనల్ స్కూల్ హిందీ ఉపాధ్యాయులు డాక్టర్ పరమానంద్ శుక్లాకు అత్యంత ప్రతిష్టాత్మ కమైన మూడు అవార్డు లను అందుకున్నారు. హిందీ భాషలో విశేష కృషి చేయంతో పాటు హిందీ భాషాభివృద్ధి చేసిన కృషితో పాటు విద్యా రంగ అభివృద్ధికి చేసిన వివిధ కార్యక్రమాలకు గానూ మూడు అవార్డులను సాధించినట్లు డాక్టర్ పరమానంద్ శుక్లా తెలిపారు. సహారా ఛారిటబుల్ ట్రస్టు సంస్థ 'డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ సేవా రత్న సమ్మాన్ - 2024' పురస్కారాన్ని అందజేసినట్లు తెలిపారు. విద్యా రంగంలో విశేష కృషి చేసిన వారికి ఈ అవార్డును అందజేస్తారన్నారు. వర్తీ వెల్‌నెస్ ఫౌండేషన్ సంస్థ దేశ, విదేశాల్లో ప్రముఖులకు వివిధ రంగాల్లో విశిష్ట సేవ చేస్తున్న వారికి 'నేషనల్ ప్రెస్టీజ్ అవార్డు - 2024ను అందజేస్తారని ఆ అవార్డు తనకు రావడం చాలా ఆనందంగా ఉందని తెలిపారు. హిందీ విద్యా బోధనలో విశేష అనుభవం, హిందీ కవిగా కూడా ఎన్నో కవితల ద్వారా చైతన్యం కల్పించిన ఆక్టర్ పరమానంద్‌కు ' బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డులో కూడా చోటు సంపాదించారని దీనికి సంబంధించిన పత్రాన్ని కూడా ఈనెల 14వ తేదీన పురస్కారం పోస్టు ద్వారా అందచేశారని తెలిపారు.

ప్రతిభ చూపిన విద్యార్థులకు అభినందన

ప్రజాశక్తి - వన్‌టౌన్ : కెబిఎన్ కళాశాలలో ఇంటర్మీడియట్ విద్యార్థులు అద్భుతాలు సృష్టిస్తున్నారని ఆ కళాశాల కార్యదర్శి తూనికుంట్ల శ్రీనివాసు అన్నారు. ఇటీవల ఇంటర్మీడియట్ పరీక్షా ఫలితాల్లో అత్యధిక మార్కులు సాధించి ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు అభినందన కార్యక్రమాన్ని ఆ కళాశాల కమిటీ కార్యాలయంలో సోమవారం నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సీనియర్ ఇంటర్ సిఎస్ఇ గ్రూప్‌కు సంబంధించి మంగం హర్షిణి (988), దేవనబోయిన భూమిక (988) మార్కులు సాధించి రాష్ట్రంలోనే ముందు భాగాన ఉన్నారని పేర్కొన్నారు. సీనియర్ ఇంటర్ ఏ అండ్ టీ గ్రూప్‌కు చెందిన పేపకాయల మేరీ (963), పీతా భానుప్రకాష్‌రెడ్డి (963) మార్కులు సాధించి రాష్ట్రంలో ముందు భాగాన ఉన్నారని చెప్పారు. జూనియర్ ఏ అండ్ టీ గ్రూప్‌కు సంబంధించి మోకా జాషువా (487), పూతి కుసుమకుమారి (487) మార్కులు సాధించారని రాష్ట్రంలోనే ముందు భాగంలో ఉన్నారని వివరించారు. జూనియర్ ఎంపీసీలో 470 మార్కులకుగానూ ఎం.శ్రీవైష్ణవి (465), సిహెచ్.తేజశ్వి (465), జూనియర్ బైసినిలో 440 మార్కులకుగానూ స్మితాషా (432), పి.లావణ్య (424)లు సాధించారని పేర్కొన్నారు. సీనియర్ ఎంపీసీలో వెయ్యి మార్కులకు పి.మనోజ్‌కుమార్ (986), ఎన్.గగనశ్రీ (984), ఏ శ్రావ్యశ్రీ (982) సీనియర్ బైపీసీలో తన్మయిమధుశ్రీ (976), జీ నోబుల్‌గాడ్‌ఫ్రే (974) మార్కులు సాధించారని వివరించారు. వీరంతా కేవలం కొద్దిమంది విద్యార్థులు తాము సాధించిన విజయాలని పేర్కొన్నారు. విద్యార్థులు సర్వతోముఖాభివృద్ధికి అన్ని విధాలుగా తమ కళాశాల పాటు పడుతుందన్నారు. తొలుత విద్యార్థులను సత్కరించారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ వి.నారాయణరావు, జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ టీ భాగ్యకుమార్ ఫైన్ డైరెక్టర్ ఎన్ శ్రీహరి తదితరులు పాల్గొన్నారు.

25 నుండి ఇంటర్నేషనల్ ఫిడే చెస్ టోర్నీ

ప్రజాశక్తి - ఎడ్యుకేషన్ : స్పార్క్ చెస్ అకాడమి ఆధ్వర్యంలో ఈనెల 25 నుండి 30వ తేదీ వరకు కానూరులోని షామ్‌రాక్ ఇంటర్నేషనల్ స్కూల్ నందు మొదటి ఇంటర్నేషనల్ ఓపెన్ ఫిడే రేటింగ్ చెస్ టోర్నమెంట్ - 2024 నిర్వహించనున్నట్లు స్కూల్ ప్రిన్సిపాల్ డాక్టర్ భారతి దర్ తెలిపారు. కానూరులోని స్కూల్ కాన్ఫరెన్స్ హాల్‌లో చెస్ టోర్నమెంట్‌కు సంబంధించి పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమం సోమవారం ఉదయం జరిగింది. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ రాష్ట్రంలో తొలిసారిగే జరిగే ఫిడే ఇంటర్నేషనల్ చెస్ టోర్నమెంట్‌కు తమ స్కూల్ ఆతిథ్య మివ్వడం ఆనందంగా ఉందని తెలిపారు. పూర్తిస్థాయి ఎయిర్ కండీషన్ హాల్‌లో పోటీలు జరుగుతాయని అందుకు సంబంధించిన ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. పోటీలలో పాల్గొనే క్రీడాకారులకు ఉచిత భోజన సదుపాయం కల్పించనున్నట్లు తెలిపారు. 400 మందికిపైగా క్రీడాకారులు పాల్గొననున్నారని ఇప్పటికే 300 మంది రిజిస్ట్రేషన్ చేయించుకున్నారని తెలిపారు. శ్రీలంక, జింబాబ్వే, బంగ్లాదేశ్, అమెరికాతో పాటు ఇండియా నుండి ప్రముఖ చెస్ క్రీడాకారులు పాల్గొంటారని తెలిపారు. పది రౌండ్లలో పోటీలు జరుగుతాయని తెలిపారు. విజేతలకు 51 నగదు బహుమతులు, 103 ట్రోఫీలు ఉంటాయని మొత్తం రూ.5 లక్షలు నగదు బహుమతులు ఉంటాయన్నారు. చెస్ పోటీల్లో పాల్గొనే క్రీడాకారులు ఈనెల 20వ తేదీలోగా ఎంట్రీలను పంపవచ్చని తెలిపారు. గడువు తేదీ తరువాత ఈనెల 24వ తేదీ వరకు రు. 500లు అదనపు రుసుముతో రిజిస్ట్రేషన్ చేయించుకోవచ్చని తెలిపారు. చెస్ గ్రాండ్ మాస్టర్, ఉమెన్ గ్రాండ్ మాస్టర్, ఇంటర్నేషనల్ మాస్టర్, ఉమెన్ ఇంటర్నేషనల్ హాస్టర్స్‌కు పోటీల్లో పాల్గొనేందుకు ఎటువంటి ప్రవేశ రుసుం లేదని ఇతరులకు నామమాత్రమపు రుసుము ఉంటుందని తెలిపారు. టోర్నమెంట్‌కు చీఫ్ ఆర్బిటర్‌గా ఇంటర్నేషనల్ ఆర్బిటర్ జి.వి.కుమార్ వ్యవహరిస్తారని తెలిపారు. పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమంలో విజయవాడ చెస్ మాస్టర్ ఎ.రామకృష్ణ, చెస్ కోచ్ ప్రవీణ్ పాల్గొన్నారు.

కమిటీ సభ్యురాలిగా డాక్టర్ రావి శారద

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : భారతదేశ ప్రభుత్వ సాంస్కృతిక మంత్రిత్వ శాఖ నేతృత్వంలో ఇటీవల ఏర్పాటుచేసిన డెవలప్‌మెంట్ ప్లాన్ ఫర్ పబ్లిక్ లైబ్రరీస్ ఇన్ ఇండియా విజన్ ఫర్ 2047 కమిటీ సభ్యురాలిగా నగరానికి చెందిన డాక్టర్ రావి శారదను ఎంపికచేశారని ఆంధ్రప్రదేశ్ గ్రంథాలయ సంఘం ఉపాధ్యక్షులు వి.కేశవరావు ఒక ప్రకటనలో తెలిపారు. డాక్టర్ రావి శారద ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్ గ్రంథాలయ సంఘం ప్రధాన కార్యదర్శిగా ఉన్నారన్నారు. రావి శారద గత నాలుగు దశాబ్దాలుగా ఆంధ్రప్రదేశ్ సంఘ ప్రధాన కార్యదర్శిగా బాధ్యతలు నిర్వహిస్తూ సంఘ పక్షాన వెలువడుతున్న గ్రంథాలయ సర్వస్వం మాసపత్రికకు సంపాదకురాలిగా ఉన్నారన్నారు. పాతూరి నాగభూషణం గ్రంథాలయ శిక్షణాలయం ప్రిన్సిపాల్‌గా, సర్వోత్తమ గ్రంథాలయ సంఘం కార్యదర్శిగా రాష్ట్రంలో పౌర గ్రంథాలయ రంగ అభివృద్ధికి విశేష కృషి చేస్తున్నారన్నారు. అనేక జాతీయ, రాష్ట్ర గ్రంథాలయ మహా సభలను నిర్వహించడమే కాక, పౌర గ్రంథాలయ రంగంలో విశేష ప్రతిభతో జాతీయ స్థాయిలో తనకంటూ ఒక గుర్తింపు సాధించారన్నారు. ఇది తెలుగు వారికి గర్వకారణమన్నారు.

శ్రీ చైతన్య విద్యార్థులకు బంగారు పతకాలు

ప్రజాశక్తి - వన్‌టౌన్ : ఇంటర్నేషనల్ టాలెంట్ సెర్చ్ ఒలంపియాడ్ సెకండ్ లెవెల్‌లో శ్రీ చైతన్య విద్యార్థులు విజయభేరి మోగించారు. ఐఎన్‌టిఎస్ఒ సెకండ్ లెవెల్‌లో మొత్తం 185 మంది విద్యార్థులు పాల్గొనగా వీరిలో ఒకరికి ట్యాబు, ముగ్గురికి స్మార్ట్ వాచ్‌లు, నలుగురికి స్పెషల్ ప్రైజ్లు, 14 మందికి గోల్డ్ మెడల్స్ దక్కించుకున్నారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ కె.సునీత ఇంతటి ఘన విజయాన్ని సాధించిన శ్రీ చైతన్య విద్యార్థులను అభినందన కార్యక్రమం సోమవారం పాఠశాలలో జరిగింది. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ సునీత మాట్లాడుతూ ఇంతటి ఘన విజయానికి కారణమైన శ్రీ చైతన్య కరిక్యులం మేనేజ్మెంట్, ప్రణాళిక, ఉపాధ్యాయుల కేరింగ్ ,విద్యార్థులను అన్ని రంగాల్లో అభివృద్ధి చెందేలా చేసిందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఈ జిఎం మురళీకష్ణ, ఆర్ వి రాజేష్, కో- ఆర్డినేటర్ సురేష్ బాబు, డీన్ నరేష్, ప్రిన్సిపాల్ కె.సునీత, ఇచ్చార్చి, ఉపాధ్యాయులు పాల్గొని విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేశారు.

టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శిగా ఎం. ఎస్.బేగ్

ప్రజాశక్తి - వన్‌టౌన్ : టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శిగా ఎంఎస్‌బేగ్‌ను నియమిం చారు. పార్టీ రాష్ట్ర అధ్యక్షులు అచ్చెన్నాయుడు, జాతీయ కార్యదర్శి నారా లోకేష్, జిల్లా అధ్యక్షులు నెట్టం రఘురామ్, విజయవాడ పార్లమెంట్ అభ్యర్థి కేశినేని శివానాద్ చిన్ని చంద్రబాబు ఆదేశాల మేరకు నియమించారు.

సిఎంను కలిసిన కాలవ

ప్రజాశక్తి - కంచికచర్ల : సిఎం జగన్‌ను కంచికచర్లకు చెందిన సీనియర్ నాయకులు కాలవ వాసుదేవరావు సోమవారం కలిశారు. బస్సుయాత్ర విడిది చేసిన కృష్ణాజిల్లా కేసరపల్లి క్యాంపు వద్ద నందిగామ ఎమ్మెల్యే డాక్టర్ మొండితోక జగన్మోహన్‌రావు, ఎమ్మెల్సీ అరుణ్ కుమార్, పార్టి రీజనల్ కో ఆర్డినేటర్ ఆళ్ల అయోధ్యరామిరెడ్డితో కలిసి కాలవ వాసుదేవరావు ముఖ్యమంత్రిని మర్యాదపూర్వకంగా కలిశారు.

ఇంటర్‌లో అన్ అకాడమీ విద్యార్థి ప్రతిభ

ప్రజాశక్తి - హెల్త్ యూనివర్శిటీ : అన్ అకాడమి విజయవాడ సెంటర్‌లో చదివిన మధుసూధన్ రెడ్డి ఇంటర్ పబ్లిక్ పరీక్షలలో 99.15 శాతం సాధించాడని సెంటర్ హెడ్ కె.ఎస్.రావు ఒక ప్రకటనలో తెలిపారు. ఇంంటర్మీడియట్ ఎడ్యుకేషన్ ఇటీవల ప్రకటించిన ఫలితాలలో మెరిట్ లిస్టులో నగరంలోని అన్ అకాడమి విద్యార్థులు ఉన్నారన్నారు. క్రమశిక్షణ, చక్కటి ప్రిపరేషన్, ఖచ్చితమైన ప్రణాళిక, సమయపాలనతో కూడిన ప్రిపరేషణ్ కారణంగానే మంచి ఫలితాన్ని సాధించాడని తెలిపారు. విద్యార్థుల కృషితో పాటు ఉపాధ్యాయుల విద్యా బోధన, తల్లిదండ్రుల సహకారం వల్లనే మంచి ఫలితాన్ని సాధించినట్లు తెలిపారు.

కళాకారుడు మృతి

ప్రజాశక్తి - తిరువూరు : తిరువూరుకు చెందిన కళాకారుడు టేకు బాలకృష్ణ (65) గుండె పోటుతో సోమ వారం ఆయన నివాసంలో మృతి చెందారు. కళా రంగంలో స్నేహ శాంతి కల్చరల్ అసోసి యేషన్ ఏర్పాటు చేసి పలు సాంఘిక సేవా కార్యక్రమాలు నిర్వహించారు. గ్యాస్ కంపెనీలో సుదీర్ఘకాలంగా పనిచేసి గ్యాస్ బాలకృష్ణగా పేరు తెచ్చుకున్నారు. ప్రస్తు తం ఆయన వైసిపి నాయకుడుగా ఉన్న ఆయన తిరువూరు ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి అభివృద్ధి కమిటీ డైరెక్టర్‌గా కొనసాగుతున్నారు. ప్రజానాట్య మండలి జిల్లా నాయకులు సాంబారు వెంకటేశ్వర్లు, వైసిపి తిరువూరు నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ నల్లగట్ల స్వామిదాస్, వైసిపి నాయకులు శీలం నాగ నర్సిరెడ్డి, గత్తం నాగేశ్వ రరావు, కాలసాని నాగేశ్వరరావు, తదితరులు బాలకృష్ణ మతికి సంతాపం వ్యక్తం చేశారు.

టిడిపిలో చేరిక

ప్రజాశక్తి - గన్నవరం : గన్నవరం మండలం కొండపావులూరు గ్రామానికి చెందిన వైసిపి కన్వీనర్ కంచర్ల లక్ష్మణ్ రావు(పండు), వార్డు సభ్యులు గజగంటి వేణు వైసిపిని వీడి టిడిపిలో చేరారు. వారికి కండువా కప్పి పార్టీలోకి సాదరంగా గన్నవరం నియోజకవర్గ టిడిపి కూటమి ఎంఎల్ఎ అభ్యర్థి యార్లగడ్డ వెంకట్రావు ఆహ్వానించారు.

ప్రజాశక్తి
ప్రతి అక్షరం... ప్రజల పక్షం

పుట్టినరోజు, వివాహ వేడుక, పదవీ విరమణ, జయంతి, వర్ధంతి, శ్రద్ధాంజలి మరియు లీగల్ మొదలగు అన్నిరకాల ప్రకటనలకై...

మీ బంధు మిత్రులకు తక్కువ సమయంలో సమాచారం తెలపాలంటే తక్కువ ఖర్చుతో ప్రకటనలకై మీ సమీపంలోని ప్రజాశక్తి కార్యాలయంలో గానీ లేదా క్రింది నెంబర్‌కు గానీ సంప్రదించగలరు.
సెల్ నెం: 94900 99530, 94900 99218

విజ్ఞప్తి
స్థానిక వార్తలతో పాటు, జాతీయ, అంతర్జాతీయ వార్తలు, విశ్లేషణల సమాహారం... ప్రజాశక్తి. చందా దారులుగా చేరండి.
94900 99218, 9490099530 నెంబర్లను సంప్రదించండి.